# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 08, మార్చి 2024 16 పేజీలు






వివరాలు 2లో..

# నేడే.. మహాశివరాత్రి

• ఓరుగల్లు నగరంలో సర్వం సిద్ధం • భక్తుల కోసం ముస్తాబైన ఆలయాలు

• శివనామస్మరణతో మార్మోగనున్న ఆలయాలు

• భక్తుల కోసం సిద్ధమైన వెయ్యిస్థంబాల దేవాలయం

ముస్తాబైన కాళేశ్వరం, కోటగుళ్లు, నైనగుళ్లు ఆలయాలు

విద్యుత్ కాంతులతో వెలుగుతున్న కాళేశ్వరం, కోటగుళ్లు



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలో నేడు మహాశివరాత్రి ఉత్సవాల కోసం ఆలయ కమిటీలు ప్రభుత్వ అధికారులు, నగరంలోని వెయ్యి స్థంబాల ఆలయంతో పాటు శివాలయాలను భక్తుల కోసం సర్వం సిద్ధం చేశారు. నేడు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు జాగారాలతో పాటు ఓం నమా:శివాయా అనే శివనామస్మరణలతో ఆలయాల వద్ద శివలింగాన్ని దర్శించుకోవడానికి శివుడి ఆశీస్సులు తీసుకోవాడానికి భక్తులు భారులు తీరనున్నారు. తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన కాకతీయులు కట్టించిన వేయి స్థంబాల ఆలయం నేడు భక్తుల కోసం ముస్తాబైంది. జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్‌తో పాటు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాష్ ఆలయ ఉన్నతాధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. వేయిస్థంబాల ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి

---

## గృహాజ్యోతి కోసం... ఎదురుచూపు





2 లో..

ఆన్‌లైన్ కాలేదంటున్న అధికారులు

ధృవపత్రాలతో కార్యాలయాల చుట్టు తిరుగుతున్న వినియోగదారులు

అందని ద్రాక్షగ గృహాజ్యోతి పథకం..!

నెల్లికుదురు, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అర్హత ఉన్న అన్ని గృహాలకు ఉచితి విద్యుత్‌ను అందించే ప్రభుత్వం గృహాజ్యోతి పథకం. ఈ పథకాన్ని ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిపెస్టోలో ప్రకటించి, అధికారంలోకి వస్తే 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకునే అర్హత కలిగి వినియోగదారులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం ఫిబ్రవరి చివరి వారంలో అమలుకు శ్రీకారం చుట్టింది, సరే ఇక్కడి వరకు బాగానే ఉన్నా అమలు చేయడంలో మాత్రం అర్హత కలిగిని 200యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు అందడం లేదని పలువురు గృహ విద్యుత్ వినియోగదారులు అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలో వేలాధిమంది అర్హత కలిగిన గృహాజ్యోతి విద్యుత్ వినియోగదారులు ఉన్పటికి అందులో వందలాధి మందికి మాత్రమే గృహాజ్యోతి పథకంలో '0' విద్యుత్ బిల్లులు

2పేజీలో

9లో..

---

■ ఓరుగల్లును పర్యటక నగరంగా అభివృద్ధి చేస్తాం

■ కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి

## పర్యాటక రంగానికి పెద్ద పీట



2 లో..

వరంగల్, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తుందని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అనారు. ఖిలా వరంగల్ మధ్యకోటలోని నాలుగు కీర్తితోరణాల నడుమ ఇండియన్ ఆయిల్ ఫౌండేషన్(ఐఓఎఫ్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫౌంటేన్, సౌండ్ లైటింగ్‌ను గురువారం రాత్రి మంత్రి జి.కిషన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగల్లు చరిత్రాత్మక నగరమని తెలిపారు. ఓరుగల్లు చరిత్రను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓరుగల్లును పర్యటక నగరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రులు కొండా సురేఖ,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రశాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్,మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ సువర్ణసురేష్,ఉమాదామోదర్ యాదవ్, పురావస్తు అడిషన్ డైరెక్టర్ జాన్వచ్ శర్మ, ప్రాంతీయ

---

## మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి

-కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.

---

## ప్రభుత్వం వృద్దులకు.... అండగా ఉంటుంది



16పేజీలో

- నూతన మహిళా వృద్ధాశ్రమం ప్రారంభించిన సీతక్క
- నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు
- గిరిజన అభివృద్ధిశాఖ మంత్రి సీతక్క

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ


# నేడే మహాశివరాత్రి

మొదటి పేజీ తరువాయి :

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు, అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.

**భక్తులతో పోటెత్తనున్న ఆలయాలు....**

శివుని ఆజ్ఞలేనిది చీమైన కుట్టదని నానుడి సామెతను నాటి నుండి నేటి అనుకరిస్తున్న మేరకు భక్తులందరు మహాశివరాత్రిని ప్రజలందరు జరుపుకోవడం విధితమే. నగరంలోని అనేక శివాలయాలు వాడవాడన నగర ప్రజల కోసం ఆలయ కమిటీలు పలు ఏర్పాట్లు చేశారు. నగర సీపీ అంబర్‌కిషోర్‌ఝా నేతృత్వంలో ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు ఆలయాల వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా జరుపాలని రెండు రోజులుగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నేడు రేపు ప్రజల ఆరాధ్య దైవమైన శివున్ని భక్తులు జాగారాలతో పూలు, పండ్లు పాలతో అభిషేకాలు చేస్తూ శివుడిపై ఉన్న తమ భక్తిని శివభక్తులు చాటనున్నారు.



# శివనామస్మరణతో మారుమ్రోగనున్న శైవక్షేత్రాలు

**-ముస్తాబైన కాళేశ్వరం, కోటగుళ్లు, నైనగుళ్లు ఆలయాలు**

**-విద్యుత్ కాంతులతో వెలుగుతున్న కాళేశ్వరం, కోటగుళ్లు**

**-శివాలయాల్లో భారీగా ఏర్పాట్లు..**

**-కాళేశ్వరానికి తరలిరానున్న భక్తులు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం, కోటగుళ్లు, నైనగుళ్లతో పాటు తదితర ఆలయాలు ముస్తాబు చేశారు. ప్రత్యేక పూజలు, బ్రహ్మోత్సవాల నిర్వాహణ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి ఇసందర్భంగా ఆలయాలు శివనామస్మరణతో మార్మోగనున్నాయి. ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం. ఉదయం నాలుగు గంటల నుండి అభిషేకాలు,అ ర్చనలు నిర్వహించుకోవడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలన్నీ ఇప్పటికే పూర్తి చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికే ఎప్పటికప్పుడు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో రివ్యూ సమావేశాలను ఏర్పాటు చేసి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక బందోబస్తును నిర్వహించనుంది. ఆర్టీసీ ఇప్పటికే కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు అనారోగ్యానికి గురైతే వారికి అందుబాటులో చికిత్స అందించే విధంగా ప్రభుత్వ వైద్యులచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులకు సులభ దైవదర్శనం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. కాళేశ్వర క్షేత్రానికి తెలంగాణ నుండే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలి రానున్నారు. శివరాత్రి రోజున ఉపవాసం నుండి జాగరణ చేస్తే పాపాలన్నీ నశిస్తాయనీ, పుణ్యం వస్తుందని



భక్తుల నమ్మకం. ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పూల, ఫలాలతో శివునికి పూజ చేస్తారు. అంతేకాకుండా ప్రతి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోతుంది. ఇసుకపోస్తే రాలనటువంటి భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు, పూజలతో పరమశివున్ని ఆరాధిస్తారు. భక్తుల పాలిట కల్పతరువైన శివునికి ఈవిశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈపర్వదినం లింగాష్టకం, శివపంచాక్షరిలను జపిస్తారు. దీపారాధన చేసే భక్తి ప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. రోజంతా పరమేశ్వరుడి ప్రార్థనలతో, చింతనలో గడిపి రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసవ, జాగారం ఎంతో ముఖ్యం. భక్తులు ఈరోజున పరమేశ్వరున్ని ఆరాధించడమే కాకుండా ఏతప్పులు చేయకూడదని, అబద్దాలు చెప్పకూడదని విశ్వసిస్తారు. ఏదాది పొడవునా ఏపూజలు చేయని వారు కూడా మహాశివరాత్రి నాడు ఈశ్వరున్ని ప్రార్థించి శివసన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాఆపత్ముడు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుందంటారు. శివున్ని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. అందుకే భక్తవశంకర అన్నారు.

# ఆర్ట్స్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన కేయూ రిజిస్ట్రార్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :*

కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను గురువారం కేయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.మల్లారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఫిజిక్స్, జియాలజీ, బాటని, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, సైన్స్ ల్యాబ్‌లను, బోధన, పరిశోధన మౌళిక వసతులు, బోధన బోధనేతర సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ సైన్స్ ల్యాబ్‌లో సిబ్బంది సరిగా పనిచేయడం లేదని, శుభ్రత పాటించడం లేదని, చాలావరకు అపరిశుభ్రంగా కనబుడుతున్నాయని, దీనివల్ల ల్యాబ్స్‌లో మెటీరియల్స్ తుప్పుపట్టిపోయే పరిస్థితి ఉందని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సరిగిపనిచేయని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు చేపడుతామని, అలాగే సమయానికి రాని ఉద్యోగస్తులపై చర్యలు తప్పవన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ఉద్యోగస్తులు



విధులకు సమయానికి హాజరుకావాలని, లేబర్ అటెండర్లు, ల్యాబ్ అసిస్టెంట్లు సమయానికి హాజరై ఆయా విభాగాలలో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్లారమేష్, పీఆర్వో డా.ఆదిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల్ని

# రెగ్యులరైజ్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని ఈ కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరుణంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రికి, వైస్‌చైర్మన్ మహమ్మద్‌కు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ నుంచి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీ చైర్మన్ డా.శ్రీధర్‌కుమార్ లోధ్, వర్కింగ్ చైర్మన్ డా.ఎం.రామేశ్వరరావు, కోచైర్మన్ డా.జి.వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, డా.పెంచాల శ్రీనివాస్, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక రంగానికి పెద్ద పీట

మొదటి పేజీ తరువాయి :



కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తుందని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అనారు. ఖిలా వరంగల్ మధ్యకోటలోని నాలుగు కీర్తితోరణాల నడుమ ఇండియన్ ఆయిల్ ఫౌండేషన్(ఐఓఎఫ్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫౌంటేన్, సౌండ్ లైటింగ్‌ను గురువారం రాత్రి మంత్రి జి.కిషన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగల్లు చరిత్రాత్మక నగరమని తెలిపారు. ఓరుగల్లు చరిత్రను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో తెలియజేయాల్సి న అవసరం ఉందని తెలిపారు. ఓరుగల్లును పర్యటక నగరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ,దేవాదాయ శాఖ మంత్రులు కొండా సురేఖ,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్,మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్, స్థానిక



కార్పొరేటర్ సువర్ణసురేష్,ఉమాదామోదర్ యాదవ్, పురావస్తు అడిషన్ డైరెక్టర్ జాన్వచ్ శర్మ, ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ పాఠక్, ఏసిఐ పర్యవేక్షకులు స్మిత ఎస్ కుమార్, కేంద్ర పురావస్తు శాఖ వరంగల్ జిల్లా అధికారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి కోసం

# 'ఎదురుచూపు'

మొదటి పేజీ తరువాయి :

వస్తున్నాయి,అన్ని అర్హతలు ఉన్నప్పటికి మాకేందుకు రావడం లేదోనని పలువురు వినియోగదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉదహారణకు నెల్లికుదురు మండల కేంద్రాన్ని ఒక్క గ్రామాన్ని తీసుకుంటే నెల్లికుదురులో దాదాపు 14వందల వరకు గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులున్నారు. ఇందులో కేటగిరి 1,2లు పోగా అర్హులైన గృహజ్యోతి వినియోగదారులు దాదాపు 12వందల వరకు ఉన్నారు.కానీ ఈ 12వందల గృహజ్యోతి వినియోగ దారుల్లో మార్చి నెల '0'బిల్లులు కేవలం 7వందల వరకు మాత్రమే వచ్చినట్లు సమాచారం,మిగితా 5వందల మంది వినియోగ దారులు అర్హులైనప్పటికి మాకేందుకు 0 బిల్లులు రాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.....మేము ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఫారంను పూర్తి చేసి అధికారులకు ఇచ్చాం.ఐనప్పటికి మా ఫారంలు అన్‌లైన్‌లో నమోదు కాలేదని,సిస్టమ్ తీసుకోలేదని అంటున్నారని,కొత్తగా తిరిగి సంబందిత ధృవపత్రాలు అధార్‌కార్డు,రేషన్‌కార్డు,ప్రజాపాలన ఫారం నెంబర్,విద్యుత్ మీటర్ నెంబర్ తీసుకుని వచ్చి సంబంధిత ఎంపిడిఓ కార్యాలయంలో అప్పగించాలని అనడంతో పలుమార్లు సదరు కార్యాలయానికి తిరిగి ఇస్తున్నామని,అధికారులు నిర్లక్ష్యంతోనే మా ఫారంలు అన్‌లైన్ కాలేదని ఇందుకు బాధ్యులైన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గృహజ్యోతి పథకానికి అర్హులమైన మాకు మార్చి నెల నుండే 0 విద్యుత్ బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నెల్లికుదురు విద్యుత్ ఏఈ సింధు ః సాఫ్ట్‌వేర్ సమస్యల వలన కొన్ని ప్రజాపాలన ఫారంలు అన్‌లైన్ కాలేదు,అందువలన ఈ సమస్య తలెత్తుతుంది. ప్రస్తుతం 0 బిల్లులు రాని గృహజ్యోతి వినియోగదారుల నుండి సంబందిత ధృవపత్రాలు సేకరించి అన్‌లైన్ చేయిస్తున్నాం. వినియోగదారులు దయచేసి అధార్‌కార్డు,రేషన్‌కార్డు,ప్రజాపాలన ఫారం నెంబర్,విద్యుత్ మీటర్ నెంబర్‌తోపాటు మీ సెల్ నెంబర్‌ను కూడ ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో నమోదు చేసుకోవాలని,ఈ నెల చివరివరకు ప్రభుత్వం సమయం ఇచ్చినందున అందరికి వర్తించేలా కృషిచేస్తాం.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్‌ను ఓడించండి

నర్సంపేట, మార్చి 7, (ప్రభాతవార్త)
పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్‌ను ఓడించండి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని రాముని పేరుతో ఓట్లను దండుకోవాలని చూస్తున్నా బిజెపి 10 సంవత్సరాల కాలంలో దేశ ప్రజల సమస్యలు పరిష్కరించని మోడీ పరిపాలన గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యావసర వస్తువు ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడతా ఉంటే చూస్తు ధరలు తగ్గించని బిజెపి ప్రభుత్వం గురువారం నర్సంపేట మండల సమితి



సమావేశం వల్లకొండ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే ఆర్థిక విధానాలను అవలంబిస్తూ దేశ సంపదలను మొత్తం కూడా దనద్య వర్గాలకు దోచిపెట్టే విధాలనే అవలంబించే బిజెపి ప్రభుత్వం గద్దెదించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమైకయ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో టీషర్ట్స్ పంపిణి

నెక్కొండ, మార్చి 7, (ప్రభాతవార్త)
నెక్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీషర్ట్స్ బహూకరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌గా విధులు నిర్వహిస్తున్న వంగర లక్ష్మణ్ బాలమిత్రుడు జుత్తికిరణ్ ప్రసాద్– రజిత, సాఫ్ట్వేర్ ఇంజనీర్ హైదరాబాద్ తన సొంత నిధులను వెచ్చించి 75 మంది విద్యార్థులకు ఉచితంగా టీషర్ట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన వహించి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాలోతు సారయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కిరణ్‌ప్రసాద్– రజితలాంటివారు దాతృత్వంలో ముందుక రావడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కారన(క్రమంలో ఎంఈవో రత్నమాల, స్టేట్ రిసోర్స్ పర్సన్ చార్యులు, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు ఐలయ్య, భారతి, గంగాధర్, వెంకటరమణ, రాజేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

స్నేహప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో.....
అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా స్నేహ ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేయుచున్న పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంధ్యరాణి, ఉపాధ్యాయులు కే.హేమలత, కే.రేష్మ, నస్రీన్, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 7, (ప్రభాతవార్త)
స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెన్నారావుపేట బ్యాంక్ మేనేజర్ మోహన్ క్రాంతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు సాధికారత దిశలో ప్రయాణిస్తున్నాయని, నేటి మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి బ్యాంకులు క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్నావని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో తీసుకున్న రుణాలు ఆదాయ అభివృద్ధి జీవనోపాదులకు వినియోగించుకుంటూ రూపాయికి రూపాన్ని మార్చిన ఘనత, మహిళ సంఘాలకు దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మోహన్‌కాంత్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలలో సగానికి పైగా మహిళా సంఘాల వాటా ఉందని, బ్యాంకు మొత్తం రుణాలు 130 కోట్లు అందులో మహిళా సంఘాలకు 59 కోట్లు ఇవ్వడం జరిగిందని 100 శాతం రికవరితో ముందు వరుసలో ఉండడం ఆనందదాయకమని మహిళా సాధికారతకు మావంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, క్యాషియర్, నవనీతచారి, మండల సమైక్య అధ్యక్షురాలు హైమ, లక్ష్మి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, కట్టయ్య, శ్రీలత, సుజాత, వివోఏలు అస్మా, సుధ, మంజుల, అమని, జ్యోతి, శ్యామ్, శరత్, రమేష్, ఐలయ్య, వివిధ గ్రామాల మహిళలు, మినీ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నల్లబెల్లి, మార్చి 7, (ప్రభాతవార్త)



రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చేరికల కమిటీ చైర్మన్ డా.గోగుల రానా ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లబెల్లి మండల బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశానుసారం నూతన అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు ప్రధాని నరేంద్రమోది అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారత్‌వైపు చూస్తున్నాయన్నారు. పదేళ్లలో దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తూ బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అన్ని మతాలను మెప్పించి అయోధ్యలో రామమందిరం నిర్మించి 140 కోట్ల మంది భారతీయులకు అంకిత చేసిన ఘతన ప్రధానికే దక్కుతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 400 ఎంపీ సీట్లు బిజెపి టార్గెట్ అని అన్నారు. తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు సైతం బిజెపి పార్టీకి ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేవిధంగా పనిచేయాలన్నారు. మండల ఇంచార్జి మల్యాల వినయ్‌కుమార్‌గుప్తా, మాట్లాడుతూ నూతన అధ్యక్షునిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ నల్లబెల్లి మండలం నుండి అత్యధిక స్థాయిలో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు పడే విధంగా ప్రతి కార్యకర్త చూడాలని మండలంలోని పార్టీ నాయకులు, అంతా ఐక్యమత్యంగా ఉండి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. అందరం ఐక్యంగా శ్రమించి కష్టపడితేనే పార్టీ గెలుపు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల ఇంచార్జి సీనియర్ నాకులు, తడుక అశోక్‌గౌడ్, బచ్చు వెంకన్న, పెరుమాండ్ల కోటి, వేముల రాజు, తడుక వినయ్, రమేష్, పాపయ్య, నారాయణ, నాగరాజు, రవి, భీమ్, ప్రమోద్, దేవేందర్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వాలి

నల్లబెల్లి, మార్చి 7, (ప్రభాతవార్త)
మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరి విషయంలో ముఖ్యమంత్రి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు ఆకలి కేకల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల పవన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 చదరపు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని హామి ఇచ్చారు. అట్టి హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని, నల్లబెల్లి మండల తహసీల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తున్నదని, అట్టి ఎజెండాలో ఉద్యమకారులకు ఇంటి స్థలం, 250 చదరపు గజాలు, ఇందిరమ్మ ఇళ్ల ప్రస్తావనే లేదని ఆరోపించారు. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్య క్రింద స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ వ్యాప్తంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిచో తెలంగాణ ఉద్యమకారులందరు ఏకమై పలు నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆకలి కేకల మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఆకుల సాంబారావు, వేముల రాజు, కొయ్యడ కుమారస్వామి, ఎన్నమల్ల నర్సయ్య, ఒదెల రవి, మామిండ్ల పెద్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముకుందరావు మృతి బాధాకరం

### -ఇల్లందుల శోభన్ బాబు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు ఇల్లందుల శోభన్‌బాబు(యుసిసి ఆర్ఐఎంఎల్) విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిసాడి ముకుందరావు ఇటీవలే రైలు ప్రమాదంలో ఢీకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన సింగరేణి గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగగా ఇతని మరణం సింగరేణి గని కార్మిక సంఘానికి తీరని లోటని అన్నారు. అతని మృతి బాధాకరమని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పగడ సంతాపం తెలియజేశారు. మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మనోవేదనతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

టేకుమట్ల, మార్చి 07, (ప్రభాతవార్త)





జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేరవేన మధుకర్ (50) అనే వ్యక్తి మనోవేదనకు గురై మానసికంగా కృంగిపోయి తన ఇంటి వద్ద ఉన్న చింత చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. స్థానికులు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేరవీణ మధుకర్ భార్య సారక్క గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయిందని, ఆమె చనిపోయినప్పటి నుంచి మనోవేదన గురవుతూ మానసికంగా ఉంటూ ఒంటరిగా ఆలోచిస్తూ ఉండేవాడని గురువారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో ఉరేసుకొని చనిపోయాడని మృతుడి కుమారుడు రాజ్‌కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు

## మహిళా బిల్లును అమలు చేసేందుకు జరిగే పోరాటాలకు మహిళలు సిద్ధంగా ఉండాలి

నర్సంపేట, మార్చి 7,(ప్రభాతవార్త)
విదేశీ విష సంస్కృతికి వ్యతిరేకంగా భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకునేందుకు 33 శాతం మహిళా బిల్లును అమలు చేసేందుకు జరిగే పోరాటాలకు మహిళలు సిద్ధంగా ఉండాలి అని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు తోట చంద్రకళ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత అన్నారు. భారత జాతీయ మహిళ సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో మొదట ఎన్ఎఫ్ఐడబ్ల్యు పథకాన్ని జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట చంద్రకళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులను అరికట్టలని పాలక ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అవి చుట్టాలుగా మారుతున్నాయని చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేసి మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పాలకవర్గాలకు ఉన్నదని పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన అమలు చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తూ మహిళలను చట్టసభల్లోకి ఆకుండా అడ్డుకట్ట వేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకురాలు దేవపాల మండల అధ్యక్ష కార్యదర్శులు తెటే మమత, సింగారపు శైలజ, కమ్మల మియాపురం మాధవి,అరుణ, హంస మంజుల, చిలుక స్వప్న, వల్లకొండ యశోద, బాదావత్ దివ్య, ఎస్‌కే పర్వీన, స్రవంతి,రమా,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

పోచమ్మ మైదాన్, మార్చి 07, (ప్రభాతవార్త)
వరంగల్ నగరం 23వ డివిజన్ ఆటో నగర్‌లోని కాకతీయ వాటర్ సర్వీసింగ్ సెంటర్ (అలియాస్ యాకూబ్ బైక్ సర్వీసింగ్)లో కార్మికునిగా పని చేస్తున్న వరంగల్ కరీమాబాద్‌కు చెందిన నేతగాని శేఖర్‌కు ఇటీవల టిప్పర్ లారీకి గ్రీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ లైన్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాల పాలయ్యాడు. అప్పటి నుంచి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న శేఖర్ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు. ఆటో నగర్‌లోని కార్మికులు, స్నేహితులు విధులు బహిష్కరించి హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

# చీకట్లో తాడిచర్ల ప్రధాన కూడలి

**-అలంకారప్రాయంగా సెంట్రల్ లైట్లు**

**-పట్టింపులేని అధికార యంత్రాంగం**

మల్హర్‌రావు, మార్చి 7, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్‌లలో చీకటి రాజ్యమేలుతోంది. గతంలో భూపాలపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ తన నిధుల నుండి తాడిచర్ల గ్రామంలో మూడు ప్రధాన సెంటర్‌లలో సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం సెంట్రల్ లైట్లు కేవలం అలంకారప్రాయంగా మాత్రమే కనిపిస్తున్నాయి. ముఖ్యమైన కూడళ్లలో సాయంత్రం సమయంలో వివిధ అవసరాల



నిమిత్తం ప్రజలు హనుమాన్ సెంటర్‌కు చేరుకుంటారు. కానీ అక్కడ లైట్లు వెలగకపోవడంతో చీకట్లో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన లైట్లు గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారిపోయాయి. మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన తర్వాత జిల్లా స్థాయి అధికారి స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామ మౌళిక సదుపాయాలపై దృష్టి సాధించకపోవడం గమనార్హం. నిత్యం మండల స్థాయి అధికారులైనా తహశీల్దార్, ఎంపిడిఓలు తిరిగే మండలకేంద్రం పరిస్థితి ఇలా ఉంటే మండలానికి ఎంతో దూరంలో ఉన్న గ్రామాల పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల కనీస అవసరాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.




కాటారం

కాళేశ్వరం

మల్హర్‌రావు

మహముత్తారం

## చిట్యాల టౌన్ యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా అల్లం రాజు**

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త



చిట్యాల టౌన్ యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన అల్లం రాజును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయ న నియామక పత్రాన్ని రాజుకు అందజేశారు. అలాగే ఉపాధ్యక్షులుగా బుర్ర రాజకుమార్, పుల్ల శ్రీకాంత్, బైరం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు మహేష్, కోశాధికారిగా ఆరెపల్లి రమణ, సహాయ కార్యదర్శిగా కట్కూరి సుమన్, కార్యవర్గ సభ్యులను నియమించినట్లు కుమార్ తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, ఓబీసీ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, చిట్యాల టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ ముఖ్య సలహాదారుడు గుమ్మడి సత్యనారాయణ, నాయకులు గంగాధరి రవి, బుర్ర మల్లేష్, పిట్టల రామచందర్, జంగా శ్రీధర్, గోల్కొండ నాగరాజు, పాల్గొన్నారు.

## పద్మ-ప్రసాదరావు దంపతుల ఔదార్యం

**-పాఠశాలకు 8బీరువాల బహుకరణ**

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త



మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన పద్మ- ప్రసాదారావు దంపతులు పాఠశాలలకు 8బీరువాలను బహుకరించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల తరగతి గ్రంథాలయాలకు ఉపయోగపడే విధంగా ఉండేందుకు బీరువాలను బహుకరించినట్లు వారు తెలిపారు. హైస్కూల్‌కు 6ప్రాథమిక పాఠశాలకు రెండు బీరువాలను అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు రూ.12వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు బీరువాలు పంపిణీ చేసిన పద్మా-ప్రసాదారావు దంపతులను గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిటీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, హనుమాన్ సేవ సమితి బాధ్యులు సాయిరెడ్డి, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, కృష్ణ, ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు రాణి, సమ్మయ్య, మమత, ఉమాదేవి, మాధవి, సునీత, గిరిజ, వాసవి, రంజిత్ కుమార్, రూప, రూప శ్రీ, రఫీ, యోగానంద చారి, సాంభరాజు, రామకృష్ణ, ప్రసాద్, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు

కాళేశ్వరం, మార్చి 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గురువారం నుండి జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవములకు అడిషనల్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇద్దరు ఓఎస్‌డి అధికారులు శ్రీనివాస్, భుజంగరావు, ఆరుగురు సిఐలు, 15మంది ఎస్సైలు, 219సివిల్, సిఆర్‌పిఎఫ్ పోలీసులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సమాచారం కోసం యూనియన్ బ్యాంక్ పక్కన గుప్త కాటేజీలో పోలీస్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు గమనించాలని కోరారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, ఓఎస్డీలు భుజంగరావు, శ్రీనివాస్, కాటారం డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తాసీల్దార్‌ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త



చిట్యాల తాసీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసీల్దార్ ఎండి ఖాజా మోహియొద్దీన్‌ను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాసీల్దార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగేంధర్, మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, నాయకులు గురుకుంట్ల కిరణ్, గుర్రపు రాజమౌళి, కనకం తిరుపతి, మైదం మహేష్, పుల్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అంగన్వాడి టీచర్లకు ఉత్తమ అవార్డు

చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలో పనిచేస్తున్న ఇద్దరు అంగన్వాడీ టీచర్లు ఉత్తమ అవార్డుకి ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని గురువారం వరంగల్ వినయ్ గార్డెన్స్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ తరుపున కార్యక్రమం నిర్వహించారు. చెన్నారావుపేట సెక్టార్‌లోని జల్లీ కాలనీ అంగన్వాడీ టీచర్ లక్ష్మీ బాయి అలాగే తిమ్మరాయిని పహాడ్ సెక్టార్‌లోనే జల్లి గ్రామ 2 అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి



ఉత్తమం అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఉత్తమ సేవలు కనబర్చిన అంగన్వాడీ టీచర్స్ ను డీడబ్ల్యూఓ శారద, ఏసిడిపిఓ విద్యులు సన్మానించి ప్రసాంశ పత్రం అందించారు. తమ సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

## శివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు

**-చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్**

గణపురం, మార్చి 07, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటగుళ్లలో నేడు శుక్రవారం జరిగే శివరాత్రి మహోత్సవ వేడుకలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన గణపురం ఎస్సై మచ్చా సాంబమూర్తి తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 50 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

**-సమస్యలకు చెక్..దరఖాస్తులు ఇవ్వని వారికి అవకాశం**

**-చిట్యాల ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి**

చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల సమస్యలను తీర్చేందుకు మండల పరిషత్ కార్యాయలంలో



ప్రజాపాలన సేవ కేంద్రంను ఏర్పాటు చేశారు. ఈమేరకు ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి ప్రజాపాలన సేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిపి, ఎంపిడిఓ రామయ్య మాట్లాడుతూ..గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకంలో 200యూనిట్ల విద్యుత్‌కు జీరో బిల్లు రానివారికి, మహలక్ష్మీ పథకంలో గ్యాస్ రాయితీ పడని వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో దరఖాస్తులు చేసుకొని వారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే సదవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిఓ రామకృష్ణ, కార్యాలయ పర్యవేక్షకుడు మహబూబ్ హుస్సేన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే

ప్రభాతవార్త-బాలసముద్రం: హనుమకొండ ప్రజాభవన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్(ఎల్‌ఓసిర) శాంక్షన్ కాపీని బాధితుని కుటుంబానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అందించారు.కాజీపేట 47వ డివిజన్‌కు చెందిన డి.నిర్మల వైఫ్ ఆఫ్ డి.రామ్మోహన్ రావు(డిసి మౌళి ట్రైలర్స్) తుంటి ఆపరేషన్ నిమిత్తం నిమ్స్‌లో చేరడం జరిగింది.అతని వైద్యం కోసం 4 లక్షల ఖర్చు అవుతాయని హాస్పిటల్‌లో వైద్యులు చెప్పడంతో



ఈ విషయం తెలుసుకున్న 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సిరిల్ లారెన్స్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 2లక్షల రూపాయలు మంజూరు చేపించారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాగే తన దృష్టికి సమస్యలను తీసుకొస్తే వాటిని పరిష్కరించుటకు ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధి పర్యాటకు ముందు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, ఇప్ప శ్రీకాంత్, గార్రే శివ, పోగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఎమ్మెల్సీ, మాజీ మంత్రి వర్యులు బస్వరాజు సారయ్య,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కుడా ఛైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా వరంగల్ రీజియన్ నుండి టిఎస్ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

ప్రభాతవార్త-బాలసముద్రం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం వరంగల్ రీజినల్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది.ప్రముఖ దైవ క్షేత్రాలైన కాళేశ్వరం, వేములవాడ, పాలకుర్తి, రామప్పకు ప్రత్యేక బస్సులు నడుపుటకు ఏర్పాటు చేస్తున్నది. భూపాలపల్లి డిపో హనుమకొండ నుండి కాలేశ్వరంకు 30 బస్సులు వరంగల్ 1 డిపో నుండి పాలకుర్తికి 8 బస్సులు తొర్రూరు డిపో నుండి పాలకుర్తికి 12 బస్సులు, మహబూబాబాద్ డిపో నుండి కురవి 15 బస్సులు, జనగామ డిపో నుండి కొమురవెల్లికి 20 బస్సులు, హనుమకొండ డిపో నుండి మెట్టుగుట్టకు మూడు బస్సులు, వరంగల్ టూ2 డిపో నుండి రామప్పకు 15 బస్సులు, హన్మకొండ డిపో నుండి వేములవాడకు 30 బస్సులు, నర్సంపేట డిపో నుండి వేములవాడకు పది బస్సులు, పరకాల డిపో నుండి వేములవాడకు 8 బస్సులు, మొత్తం వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుండి 259 బస్సు ట్రిప్పులను నడిపించుటకు ఏర్పాటు చేయడమైనది. హనుమకొండ బస్టాండ్ నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును వేములవాడకు నడిపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే భక్తుల రద్దీకి అనుగుణంగా కాళేశ్వరంకు రామప్పకు పాలకుర్తికి బస్సులు హన్మకొండ బస్టాండ్ నుండి నడుపబడునని తెలియజేశారు. అలాగే అన్ని డిపోల పరిధిలో దైవ క్షేత్రాలకు భక్తులారా దీని బట్టి బస్సులు నడుపుటకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 7 8, 9 మూడు రోజుల పాటు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడిపుస్తామని వరంగల్ రీజియన్ మేనేజర్ జె.శ్రీలత తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు

### -ఎంపీపీని శాలువాతో సత్కరించిన ఎంపీడీవో ఎన్.విజయ్‌కుమార్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి: మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మహిళల దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ విజయ్ కుమార్ మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. వారికి ప్రత్యేకంగా ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసి ఆకర్షితులు నిలిచారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపీడీవో ఆధ్వర్యంలో అందించారు. అనంతరం ఎంపీపీ మేకల స్వప్నకు శాలువాతో సత్కరించి అభినందించారు. ఎంపీడీవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవ సందర్భంగా ఆటపాటలతో వారిని చైతన్యం కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా ఓటర్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ల నిండిన వారు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే మహిళలు ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని రాజ్యాంగములోని హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్‌డి రవి, ఏపీఎం రవీందర్, కోర్డినేటర్ అంబాల రవీందర్, కార్యదర్శి తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.




## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన ఏర్పాట్లు పూర్తి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన ఏర్పాట్లు పూర్తి చేశారు. సభా స్థలిలో ఏర్పాటు పరిశీలించిన ఇండస్ విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఫౌండేషన్ ఛైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి పరిశీలించారు.గల ఏడాది కంటే రెట్టింపు వైభవంగా రాకేష్ రెడ్డి జరుపుతామన్నారు.శుక్రవారం హయగ్రీవ చారి గ్రౌండ్స్‌లో సాయంత్రం 5.30 గంటలకుప్రారంభం కానున్న వేడుకలు తెల్లవారుజామున 4 గంటల వరకు నిర్విరామంగా సాగనున్న ఆధ్యాత్మిక,సాంస్కృతిక సమ్మేళనం.రాత్రి 6.30 నిమిషాలకు శివపార్వతీ కళ్యాణంతో వేడుకలు పారంభకానున్నాయి.బ్రహ్మ శ్రీ డాక్టర్ ఎల్.వి.గంగాధర శాస్త్రి , శ్రీ రాధామనోహర్ ప్రవచనలు ఉంటాయి.వందేమాతరం శ్రీనివాస్, చరణ్ అర్జున్, సత్యభామ, సాకేత్, లక్ష్మి, అనితల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.ప్రతీ ఏడూ ఓరుగల్లు పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్న విశిష్ట వ్యక్తుల సన్మానం కోసమై 8 మందికి కాకతీయ పురస్కారం అందజేయడం జరుగుతుందని,మన ఓరుగల్లుకే ఒక మణిహారం అయినీ ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.యువత, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని,50వేలకు సరిపడా ఏర్పాట్లు చేశామని తెలిపారు.ప్రతీ ఏడూ సహకరించినట్టుగానే పోలీస్ శాఖ వారు, జీడబ్ల్యూఎంసి సిబ్బంది, సామాన్య ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్పోరేటర్లు రవి నాయక్, రాములు, కార్యక్రమ ఇన్చార్జి అభిషేక్, సుకాంత్, దీపక్, భూపతి రాజు, మహేష్, మంద సురేష్, అర్మిష్, నరేందర్, దేవయ్య, కుచన క్రాంతి, ప్రమోద్ రెడ్డిలు పాల్గొన్నారు.

## సాయిబాబా టెంపుల్‌ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-బాలసముద్రం:



హన్మకొండ 4వ డివిజన్ యాదవ్ నగర్‌లో సాయిబాబా టెంపుల్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరారు.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు బి.శ్రీధర్ యాదవ్, కార్పోరేటర్లు పోతుల శ్రీమాన్, మాజీ కార్పోరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.కుమార్ యాదవ్, సాయిబాబా దేవాలయ కమిటీ అధ్యక్షులు జంగా రమేష్, తుల శ్రవణ్, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కార్పొరేటర్లు అశోక్, కార్పోరేటర్ దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వడ్డేపల్లి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాట్లను మాజీ కుడా ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌తో కలిసి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పరిశీలించారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులను కోరారు.

నాగు పాము ప్రత్యక్షం...



ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో మాట్లాడుతూ గత కార్తీక పౌర్ణమి,అదేవిధంగా గురువారం ఆలయంలోకి నాగపాము ప్రవేశించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గర్భగుడిలోకి శివలింగాన్ని సైతం ఆ పాము తాకినట్లు వివరించారు.

## పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రభాతవార్త, ఎల్కతుర్తి: మండలంలోని వల్బాపూర్ దామెర గోపాల్పూర్ తదితర ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ టీచర్లకు శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు వాసంతి, సుహాసిని, అనితలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. మహిళలు గౌరవించ బడే చోట దేవతలు నడయాడబడతారని, వీరు కేవలం ఉద్యోగ రంగంలోనే కాకుండ, రాజకీయ, వ్యాపార, రక్షణ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఇందిరా గాంధీ, కల్పనా చావా, పీటీ ఉష, ఎంఎస్ సుబ్బులక్ష్మి, ద్రౌపది ముర్ము, కరణం మల్లీశ్వరి లాంటి వారు ఆదర్శం కావాలని కోరారు. ఉపాధ్యాయులు రఘు రాం, రమేష్‌లు సిఆర్పిలు పబ్బురాజు, రమేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత సాధించే దిశగా మహిళలు ఎదగాలి

## నవ సమాజ నిర్మాతలుగా మహిళలు

## జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త :

నేటి సమాజంలో అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో మహిళలు ముందుండి మహిళా సాధికారత సాధించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం జరిగిన మహిళా ఉపాధ్యాయినీల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల టీచర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ మహిళలు ఒక తల్లిగా, కూతురిగా, భార్యగా, సామాజిక సేవకురాలిగా అనేక రకాల పాత్రలు పోషిస్తున్న మహిళలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో మహిళలకు గొప్ప స్థానం ఉందని, దానిని నిలబెట్టేలా ప్రతి మహిళ కృషి చేయాలని కోరారు. ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లు మరియు సమాజ నిర్మాణ



క్రియలో మహిళ పాత్ర కీలకంగా ఉందని తెలిపారు. ములుగు జిల్లా డీసీఈబి కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ విద్యారంగంలో, ఉద్యోగ రంగంలో, సామాజిక సేవా రంగంలో మహిళల యొక్క స్థానం ఉన్నతంగా ఉందని, దీని పటిష్టత కోసం మహిళలందరూ ఐక్యతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 30 మంది టీచర్లను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు శిరువ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, సంఘ బాధ్యులు బిల్ల స్రవంత్, దేగల రమేష్, లవనిక, చెవుల మహేష్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొనగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

## కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన తెలంగాణ దళిత బంధు సాధన సమితి నాయకులు జనగాం రవీందర్

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త :

గత రెండు నెలలుగా శాంతియుత పోరాటం ద్వారా తమ ఆకాంక్షను తెలియజేస్తూ దళిత బంధు లబ్దిదారులు గురువారం లక్ష్మీదేవిపేటలో వినూత్న రీతిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనగాం రవీందర్ మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా ఆదుకోవాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను ఆదుకుంది. రెండవ విడత దళిత బంధు పథకంలో భాగంగా కలెక్టర్ ద్వారా నియోజకవర్గానికి 1100 మంది లబ్దిదారులను ఎంపిక చేసిందని, గ్రౌండింగ్ సైతం పూర్తి చేయగా, ఎన్నికల కోడ్ రావడంతో ప్రక్రియ నిలిపి వేశారు. ఎలక్షన్లు అయిపోయి మూడు నెలలు కావస్తున్నప్పటికీ నిధుల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల లోపు వారం రోజుల్లో లబ్దిదారుల ఖాతాల్లో కలెక్టర్ అకౌంట్‌లలో ఉన్న రూ. 26 కోట్ల 49 లక్షల రూపాయలను వెంటనే జమచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన రాష్ట్ర నాయకులు పత్తిరి దశరథం, బలిజ తిరుపతి, మోరే రవి, జీడి రవి, ఇటికాల భద్రయ్య, సెగ్గం లచ్చులు, నీలం రవి, పత్తి రవి, నారమల్ల సురేష్‌లు పాల్గొన్నారు.



# కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లను సన్మానించిన టీఎన్జీవోస్

## మా జిల్లా మహిళామణులు ఇలా త్రిపాఠి, పి.శ్రీజ

## మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తున్న ఉన్నతాధికారులు

## టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు

టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని, ములుగు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజలను టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్యలు శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లాలో సమర్థులైన కలెక్టర్‌గా పేరొందిన ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ లు జిల్లా లోని మహిళల సమస్యలు అర్థం చేసుకొని వారిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన మేడారం జాతరలో ఒంటి చేత్తో చేత్తో అంత పెద్ద జాతరను కోటిన్నర భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించారని వారు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉద్యోగుల ఒత్తిడిని తగ్గించేందుకు,



మానసికోల్లాసానికి రెండు రోజులు ములుగు జిల్లా కేంద్రంలో క్రీడలు నిర్వహించారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని వృత్తి పరంగా ప్రోత్సహిస్తున్న కలెక్టర్‌కు, అడిషనల్ కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మహిళా విభాగం నాయకురాలు మేఘన, కోశాధికారి కవిత, అసోసియేట్ అధ్యక్షురాలు సరిత, టీఎన్జీవోస్ వైస్ ప్రసిడెంట్ గడ్డం రమాదేవి, టీఎన్జీవోస్ అసోసియేట్ అధ్యక్షుడు ఆర్. రాజేశ్వర్ రావు, శ్రీవాణి, వర్ష, సౌమ్యరెడ్డి, శ్రావ్య, సింధుజ, జేసింత, ఇందిరా, రేణుక, రవళి, ప్రత్యూష, జయ, టీఎన్జీవోస్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా టీచర్లలో ఉత్సాహం నింపిన సన్మానం

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త

: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ఎస్టీయు మండల శాఖా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయినీలను గురువారం వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. వెంకటాపూర్ మండల పరిధిలోని ఉపాధ్యాయినీలను ఎస్టీయు సంఘం జిల్లా అధ్యక్షులు శిరువ సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్‌ల ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, విష్ణుమూర్తిలు సన్మానం కార్యక్రమానికి రూపం తీసుకువచ్చారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, జీసీడీఓ రమాదేవిలు ముఖ్య అతిథులుగా హాజరై టీచర్లను



సన్మానించారు. దీనితో టీచర్లలో ఉత్సాహం నెలకొంది.




# ఆటో నగర్‌లో విద్యుత్ షాక్‌తో గాయపడిన యువకుడు మృతి

పోచమ్మ మైదాన్, మార్చి 07, ప్రభాతవార్త

వరంగల్ నగరం 23వ డివిజన్ ఆటో నగర్‌లోని కాకతీయ వాటర్ సర్వీసింగ్ సెంటర్ (అలియాస్ యాకూబ్ బైక్ సర్వీసింగ్)లో కారి క్లీనిగా పని చేస్తున్న వరంగల్ కరీమాబాద్‌కు చెందిన నేతగాని శేఖర్‌కు ఇటీవల టిప్పర్ లారీకి గ్రీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ లైన్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాల పాలయ్యాడు. అప్పటి నుంచి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న శేఖర్ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు. ఆటో నగర్‌లోని కార్మికులు, స్నేహితులు విధులు బహిష్కరించి హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.



# ములుగు డీఈఓకు ఎస్టీయు సన్మానం

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త :



ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణినికి ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లకావత్ శ్రీనివాస్ నాయక్, గజవెల్లి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరువ సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్ ల పర్యవేక్షణలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన మహిళా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎస్టీయు నాయకులు డీఈఓకు సన్మానం చేశారు.

# ఎంఈఓను సన్మానించిన ఎస్టీయు

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాస్‌ను ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గజవెల్లి విష్ణుమూర్తి ల ఆధ్వర్యంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరువ సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ ల పర్యవేక్షణలో గురువారం వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్టీయు వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయినీలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓకు సైతం శాలువాతో సత్కరించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పోచమ్మ మైదాన్, మార్చి 07, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మా భూమి సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన మహిళల సాధికారత కోసం స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని గురించి ఆమె యొక్క పాటల రూపంలో అద్భుతంగా



వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీదేవుని యొక్క అత్యంత శక్తివంతమైన అందమైన సృష్టికి మన ఉనికి వెనుక ఒక స్త్రీ ఉందని, సమాజంలో ఎక్కడో చోట స్త్రీలను ఇంకా తక్కువ చూపుతోనే చూస్తునే ఉన్నారని, పురుషుల కంటే బలహీనంగా ఉంటారని కొందరు నమ్ముతారని, అయినప్పటికి ఒక పురుషుడు ఉనికిలో ఉన్నాడంటే అందుకు



కారణం స్త్రీ అని, సృష్టికి ప్రతి సృష్టి అని మన జీవితాన్ని గడపడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఒక ప్రాణికి ప్రాణం పోసే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. మహిళలు వృత్తిపరంగా ఎన్నో రంగాల్లో పురుషునికి సమానంగా రాణిస్తున్నారన్నారు. కాబట్టే సమాజంలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించాలని అన్నారు. అదేవిధంగా మరోక ముఖ్యఅతిధిగా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత మంచి ఉదోయగాలు సంపాదించాలని ఉన్నతంగా స్థిర పడాలని, అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారతి మాట్లాడుతూ స్త్రీల ఎదుగుదలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్, డాక్టర్ ధర్మారెడ్డి, శోభ, అనిల్, మోహన్, జికె.కుమార్, కెప్టెన్ సతీష్, రవి, శ్రీనివాస్, సుమలత, అరుణ, ఉదయ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులు పీఏసి 741హైబ్రిడ్ మొక్కజొన్న విత్తుకోవాలి

### - మెగా హార్వెస్ట్ డే క్షేత్రస్థాయి ప్రదర్శన

గీసుకొండ, మార్చి 7 ప్రభాతవార్త :



గీసుకొండ మండలంలోని కొనయిమాకుల గ్రామంలోని కందిరి రాజు చేనులో యుపీఎల్ అడ్వన్త సీడ్స్ వారి పీఏసీ 741మొక్కజొన్న చేనులో మెగా హార్వెస్ట్‌డే క్షేత్రస్థాయి ప్రదర్శనలో భాగంగా రైతుల ముందు ఒకగుంటలో వచ్చే దిగుబడిని కంకులు పట్టించి ప్రత్య క్షంగా చూపించినట్లు కంపెనీ ప్రతి నిధులు తెలిపారు. హార్వెస్ట్‌డే ప్రతి నిధులు ఒక ఎకరానికి 41.5 క్వింటాళ్ల దిగుబడిని చూపించడం జరిగిందని రైతు తెలిపారు. ఈసందర్భంగా రైతు మాట్లాడుతూ మొక్కజొన్న అధిక వర్షాలకు దెబ్బతినకుండా చేను ఎత్తు తక్కువ పెరిగి కిందపడకుండా ఉందని, గింజ నారింజరంగులో ఉంది కాబట్టి మార్కెట్‌లో మిగతా రకాలతో పోల్చుకుంటే రేటు ఎక్కువ పడే అవకాశం ఉందని, బెండు సన్నంగా ఉందని, చేనే మొత్తం కంకులు ఒకేతీరు ఉందని, ఎకరానికి 41.5క్వింటాళ్ల దిగుబడి రావడం సంతోషంగా ఉందని రైతు హర్షం వ్యక్తంచేశారు. ఈ యాసంగి, వర్షాకాలంలో పీఏసీ 741హైబ్రిడ్ మొక్కజొన్నను రైతులు వేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. కార్యక్రమంలో కంపెనీ టీఎస్ఎం జి.ప్రవీణ్‌గౌడ్, ఎండీవో చింతం వినయ్, జి.మునందర్, చిట్టిరమేష్, సురష్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ వర్సిటి సైక్లింగ్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభి ఉద్దీన్ పంజాబ్ అమృత్సర్ యూనివర్శిటీలో 50కిలోమీటర్ల సైక్లింగ్ పోటీల్లో పాల్గొనడానికి వెళ్లుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోత్స ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు కళాశాలలో విద్యార్థిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లారమేష్ కళాశాల పీడీ డా.భాస్కర్ తదితరులు అభినందించారు.



## కరెంట్‌షాక్‌తో యువకుడు మృతి

జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :



కరెంట్‌షాక్‌తో యువకుడు మృతిచెందిన సంఘటన జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో జరిగింది. సంఘటనకు సంబం ధించి ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల మేరకు.. పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కారె చంద్రయ్య చిన్నకుమారుడు కారె రవి (29) గురువారం ఉదయం ఇంటినుంచి పొలం పనులకోసం బావివద్దకు వెళ్లాడని, ఈసందర్భంగా అదే గ్రామానికి చెందిన సరేంద్రి అబ్బ య్య చంద్రయ్య మరో కుమారుడైన కరుణాకర్‌కు ఫోన్‌చేసి కరెంట్‌షాక్‌తో రవి మరణించినట్లు నూనెముంతల సదానందం తెలుపగా సంఘటన స్థలానికి వెళ్లి చూడగా రవి కరెంట్ షాక్‌తో మృతిచెంది ఉన్నాడని తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ తిరుపతి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేయూ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో రూబీ జస్ట్ 24సాంస్కృతిక సంబరాలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :




బుధవారం జరిగిన టెక్నికల్ ఈవెంట్స్‌లలో వివిధ డిపార్ట్మెంట్‌లో నిర్వహించిన ఈవెంట్లలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సదానందం నగదు బహుమతితో సత్కరించారు. గురువారం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రొ.సదానందం ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువులో మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థినిలు గ్రూప్ డాన్సులు, సోలో డాన్సులు, పాటలు, కామెడీలుచేసి ఉర్రూతలూగించారు. కార్యక్ర మంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ క్రాస్ కంట్రీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :

ఈనెల 10 నుంచి నాందేడ్‌లోని ఎస్ఆర్‌టీఎంలో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ క్రాస్ కంట్రీ టీమ్‌ను ఎంపిక చేశారని, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్యతెలిపారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పోచమ్మ మైదాన్, మార్చి 07, ప్రభాతవార్త



విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించిన విద్యా విధానంపై సమీక్షించుకోవడమే వార్షికోత్సవ ముఖ్య ఉద్దేశమని కృష్ణవేణి స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వట్నాల శ్రీనివాస్ అన్నారు. వరంగల్ నగరంలోని 4వ బెటాలియన్ మామునూరు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో గురువారం వార్షికోత్సవ దేకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిలో ఉత్తీర్ణత శాతం పెంపొందించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థికి ఆధునిక పద్ధతుల్లో నాణ్యమైన విద్యను అందించడమే కృష్ణవేణి స్కూల్స్ ప్రాముఖ్యతని అన్నారు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని మేధాశక్తిని తెలుసుకుని రాష్ట్ర సాంకేతిక పరమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు , క్రీడలు, వ్యాసరచన పోటీలతో పాటు ఎన్సిసి రంగాల్లో కూడా రాణించేలా విద్యార్థులను తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ మాలతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.సురేందర్, డీన్ పి. కల్యాణ్ రామ్, మామునూరు స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కాజీపేట్ శిరీష గోపాల్‌పూర్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, దేశాయిపేట కేటీఎస్ వైస్ ప్రిన్సిపాల్ నజూర్ సుల్తానా, హన్మకొండ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఆసియా పారుకి, మామునూరు కేటీఎస్ పేరంట్స్ కమిటి అధ్యక్షుడు జోగిరెడ్డితో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, ట్రై సిటీ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీలతో భూకబ్జాలు చేసేవారిపట్ల కఠినచర్యలు తప్పవు

### - సీఐ రఘుపతిరెడ్డి

జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :

ఫోర్జరీలతో నకిలీ పట్టాలను తయారుచేయడం ప్లాట్లను అమ్మడం లాంటి వారిపై చట్టరిత్య కఠినచర్యలు తప్పవని సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. జనగామ పట్టణంలోని సంజయ్‌నగర్ ప్రాంతానికి చెందిన మారబోయిన నాగమ్మను మాయమాటలతో నమ్మించి నకిలీ దస్తావేజులు సృష్టించి ప్లాట్‌ను అంటగట్టిన విషయం తెలుసుకుని బాధితురాలు నాగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ సృజన్ కేసునమోదు చేసి సదరు వ్యక్తులైన అరికెల సారయ్య, మానుపాటి ప్రసాద్, ఠాకూర్ ఉదయ్‌సింగ్ (బాబ్జి) నామాల రాజమణి శంకర్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ ల్యాండ్ కబ్జాలు, ఫేక్ రిజిస్ట్రేషన్లు, ఫోర్జరీ డాక్యుమెంట్లు చేసే వ్యక్తులపై అమాయక ప్రజలను మోసం చేసే వ్యక్తులపై కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.

## మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకుని నిరసన తెలిపిన వారిపై కేసునమోదు..

జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తావద్ద శామీర్‌పేట నుంచి హైదరాబాద్ వైపుకు వెళ్లుతున్న పంచాయి తీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కాన్వాయ్‌ని అడ్డుకుని ప్లకార్డులతో నిరసన తెలిపిన బీఎస్పీ కార్యకర్తలు అయిన మడిపడిగ చంద్రశేఖర్, రాపాక శ్రీశైలం, ఈరుగు మహేందర్, బాస్కుల రాజు, చిలుముల అర్జున్‌లపై ఎస్ఐ తిరుపతి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-గత ప్రభుత్వాలు మా జీవితాలను గాలికొదిలేశారు**

**-గత ప్రభుత్వంలో అన్యాయం జరిగింది ఈ ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా**

**-పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**-ఎన్‌హెచ్ఎం జనరల్ సెక్రటరీ రుక్మొద్దిన్**

మహబూబాబాద్,మార్చి 7,(ప్రభాతవార్త

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఎన్.హెచ్.ఎం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ రుక్మొద్దిన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా మా జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 23సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. మేము కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విశిష్ట సేవలంది ంచామని గత ప్రభుత్వం దానిని గుర్తించ కుండా మాపై నిర్లక్ష్యంగా వ్యవహ రించార న్నారు. కనీస ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అయినా ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యోగరిత్యా అనేక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని నూతన ప్రభుత్వం లోనైనా న్యాయం జరుగాలని కోరుతు న్నామన్నారు. ఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్సుల వేతనాలను రూ.44.600కు పెంచాల న్నారు. అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పిహెచ్ఎం జీతం రూ.40వేలు చెల్లించాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న అకౌంటెంట్, డిఈవోస్‌లను ఎల్.డి కంప్యూటర్‌గా క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. ఎన్‌హెచ్ఎం ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. పల్లె దవాఖాన మెడికల్ ఆఫిసర్స్‌కి 30శాతం పిఆర్‌సిని కలుపుతూ రూ.52వేల వేతనం అందించాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వయస్సుతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని ఉద్యోగ నియామకాలలో వయసు సడలింపు చేయాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్, డిఎ, హెచ్ఆర్ఎ చెల్లించాలని వీరందరి సర్వీసులు క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, డాక్టర్ వాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్మయి, రమ్మలత, ప్రతిభ, కిషోర్‌కుమార్, రాజ్‌కుమార్, కిరణ్, నరేష్, అర్జిత్, సుమలత, అశ్విని, గోవిందమ్మ, జ్యోతి పాల్గొన్నారు.




# కురవి జాతర ప్రారంభం

కురవి, ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. మొదటగా గురువారం ఆలయ వంశంపారంపర్య అర్చకులు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు తీసుకవచ్చి అంకురార్పణ చేయడంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్ కుమార్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మేళతాళాల నడుమ పసుపు కుంకుమను ఆలయానికి తీసుకొచ్చారు. స్వామివారి అంకురార్పణ కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, పుణ్యావచనం, పంచగవ్య ప్రాసన, కంకణ ధారణ, దీక్షాదారణ, అఖండ



దీపారాధన, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, ద్వజారోహంతో అంకురార్పణ కార్యక్రమం ముగుస్తుంది. అంకురం అనగా మొలక, ఆరోపణ అనగా మొలకెత్తడం పుట్టమట్టిని ప్రమిదలతో తీసుకొచ్చి నవధాన్యాలతో అంకురార్పణ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పెనుగొండ అనిల్‌కుమార్, నాగేందర్, రమేష్, శ్రీనివాసులు, పుణ్యమూర్తి, విజయ్ కుమార్, రవితేజ, శివుడు, అభిలాష్, విజయ్, ఆలయ ఈవో సత్య నారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, దొంగల జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, సత్యనారాయణ, బిక్షపతి, సక్రు, సోమ్లు, బక్ష, శ్రీను, కాంగ్రెస్ నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, అవిరె మోహన్‌రావు, వీరభద్రం, వీరన్న, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలి

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,మార్చి 7,(ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జ్యోతిప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లిపల్లి రవీందర్‌రావు, ఎంపి మలోతు కవితలతో కలసి పలువురు మహిళలను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగంలో అనేక సౌకర్యాలను కల్పించిందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మహిళలు పనిచేసే చోట స్వేచ్ఛ, సమానత్వం ఉండేలా విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు లింగబేదం లేకుండా పురుషులకు దీటుగా అన్నిరంగాల్లో చైతన్యవంతులు కావాలన్నారు. అత్యుత్తమ సర్వీసులలో



మహిళలు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. మరింతగా శ్రమించి ఉన్నత శిఖరాలను అదిరోహంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, జెడ్పిసీఈవో రమాదేవి, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, వివిధ శాఖల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టును సన్మానించిన కలెక్టర్

**ఒక మహిళా జర్నలిస్టుగా రాణించడం**

**మహిళా లోకానికే గర్వ కారణం**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో వార్త దినపత్రికలో సీనియర్ జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల ఇందిరా దేవిని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి గురువారం శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహి ళలు తలుచుకుంటే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని, అందుకు నిద ర్శనం ఇందిరా దేవి జర్నలిస్టుగా పనిచేయడమేనని అన్నారు. జర్నలిస్టుగా మహిళలు అతి తక్కువ మంది ఉంటారని, ములుగు ఏజెన్సీ ప్రాంతంలో ఒక మహిళ జర్నలిస్టుగా ఇందిరా దేవి రాణించడం మనందరికీ గర్వకారణమని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సన్మానించినందుకు ఇందిరా దేవి కలెక్టర్‌కు, అడిషనల్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, మార్చి 7, ప్రభాతవార్త



ప్రజా ప్రతినిధులు,అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడినడ అన్నారు.గురువారం పరకాల మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడినడ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేను మండల పరిషత్ అధ్యక్షులు తక్కళ్లపల్లి స్వర్ణలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సిలువేరు మొగిళి,ప్రజా ప్రతినిధులు అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల వారిగా అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలువాలని, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి ప్రజాప్రతి నిధులు, అధికారులు బాధ్యతాయుతంగా మసులుకోని ప్రజల అభిమానం చూరగొనాలని అన్నారు,గ్రామాలలో ప్రజలు త్రాగునీరు సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులు తాను ఎస్‌డిఎఫ్ ద్వారా ఇచ్చేందుకు వస్తానని అందుకు అంచనాలు వేసి తనకు ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో సన్మానం**

**స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, మనుగడ లేదు**

**ములుగు జిల్లా పరిపాలన అధికారి ఇలా త్రిపాఠి**

ములుగు, మార్చి 7, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజతో కలిసి గురువారం జిల్లాలోని మహిళా ఉద్యోగినులకు శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. మహిళలను ఉత్తేజపరిచే విధంగా ఆమె ఇచ్చిన సుమారు అర గంట పాటు మాట్లాడారు. కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్‌లను సందర్శించారు. అనంతరం సమావేశ మందిరంలో కేక్ కట్‌చేసి మహిళా దినోత్సవం వేడుకలను ప్రారంభించారు. మహిళా దినోత్సవం



పురస్కరించుకొని ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు లేకుంటే సృష్టి లేదని, మానవ మనుగడ లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక మహిళ ఆపదలో ఉంటే తోటి మహిళలు అండగా నిలబడాలని వారిలో మనోధైర్యాన్ని నింపాలని, మహిళలు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మహిళలు నేనేం సాధిస్తానని, నాతో ఏం జరుగుతుందని నిరాశ నిస్పృహలకు లోను కాకుండా నిరంతరం సంకల్పంతో ఆత్మస్థైర్యంతో ధైర్యంగా అనుకున్నది సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ఇతర అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పారదర్శకంగా పనిచేద్దాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

పార్లమెంటరీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి పార దర్శంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచి ంచారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల పకడ్బంది నిర్వహణ కోసం తీసుకోవాల్సి న చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పోలీసు అధికారులకు ఒకరోజు ఎన్నికల శిక్షణా తరగతులను నిర్వహించారు. డిసిపి,అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు



పాల్గొన్న ఈ శిక్షణా తరగతుల్లో ఎన్నికల నోటి ఫికేషన్ నుండి ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత పోలీస్ అధికారులు నిర్వహించా ల్సి న విధులు, పాటించాల్సి న నియమ నిబంధనలను వివరించారు. ఈ సంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నిక సంఘం విధులు నిర్వహంచాలని, శాసన సభ ఎన్నికల నిర్వహణ తరహాలోపార్లమెంట్ ఎన్ని కలను సైతం ఎలాంటి సంఘటన జరగ కుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వ హించాలని, ఎన్నికల విధుల్లో భాగంగా ఎవరైన ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘనలకు పాల్పడి నట్లయితే ఇందుకు సంబంధించిన పోలీస్ అధికారులు సాక్ష్యాలు సేకరించాలని, ఎన్నిక సమయంలో పోలీస్ అధికారులు తక్కువ మాట్లాడి ఎన్నిక పనిచేయడం అవసరమని, ప్రజలు స్వచ్ఛంధంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ప్రశాంత వంతమైన వాతావరణాన్ని కల్పిచండంలో పోలీసులు ప్రధానపాత్ర పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు రవీందర్, అబ్దుల్‌బారి, ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్ పాల్గొన్నారు.

# మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి

*మొదటి పేజి తరువాయి :*

మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలో వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మట్లాడుతూ విద్యార్థినులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించాలన్నారు. ఉన్నత విద్యతో పాటు జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచేందుకు విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కళాశాల విద్యార్థులు సంఖ్య అధికంగా ఉండటంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.బలరాం మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. కళాశాల విద్యార్థినులు కిట్ బాక్సింగ్‌లో బంగారు పతకాలను గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా.వి.సృజనప్రియ ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక ఆరోగ్య సమస్యలను గురించి వివరించారు. అదేవిధంగా హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే అన్ని రంగాల్లో



ప్రతిభను చాటవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చైర్మన్ డా.సిహెచ్ అనూష, అసిస్టెంట్ ప్రొఫేసర్ కార్యక్రమ కన్వీనర్ డా.ఎస్.సౌజన్య, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, బోధనేత సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సత్తాను చాటుతున్నారు

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

నేటి మహిళలు అన్ని రంగాల్లో తమదైన సత్తాను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం వడ్డెపల్లిలోని టీఎన్జీవోస్ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితం కాబడిన స్త్రీలు కాలానికి అనుగుణంగా మార్పులకు భిన్నంగా వారికివ్వబడిన హక్కులు సాధించుకునే క్రమంలో తొలుత చదువును ఆయుదం చేసుకొని శాస్త్ర సాంకేతిక రంగాలవైపు దృష్టి సారించి వైజ్ఞానిక వేత్తగా అనేక నూతన ఆవిష్కరణలు చేస్తున్నారని అన్నారు. అయితే ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు విద్యావంతులు కాలేకపోవడం బాదాకరమని అన్నారు. మహిలలు విద్యాపరంగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, సాంస్కృతికంగా సాధికారత దిశగా కృషి చేసిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేడు ఉమ్మడి జిల్లాలో అనేకమంది ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ఎక్కువ శాతం మహిళలే అని అందుకు కారణం చదువు, రాజ్యాంగం అందించిన హక్కు



అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, స్థానిక కార్పొరేటర్ ఎనుగుల మనస-రాంప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవిలత, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వసంతలక్ష్మి, జిల్లా కోఆపరేటివ్ అధికారి నీరజ, అనురాగ్ హెల్పింగ్ సొసైటి అధ్యక్షురాలు అనితారెడ్డి, సిడిపివో భాగ్యలక్ష్మి, డా.టీ.సాంబలక్ష్మి, ప్రముఖ న్యాయవాది కే.ఆర్.మంజుల, సూపరిండెంట్ లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ సహాయకులు ఈ.వెంకట్‌రామ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీన్‌కుమార్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ జి.కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళా పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధితోనే దేశాభివృద్ధి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :*

మహిళా అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో విశ్వవిద్యాలయ మహిళ అధ్యయనకేంద్రం, వేదన, అంటి సెక్సువల్ హెరాస్మెంట్ సెల్ సంయుక్త నిర్వహణలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు-2024లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్త్రీలు నాలుగు గోడలకు పరిమితం కావద్దని, వాస్తవాలు గ్రహించాలని, దోపిడీ పీడనకు గురయ్యేది మహిళలే అని, మహిళలు దేవతామూర్తులు అని, ఇప్పటికీ ఉద్యోగ మహిళలో కూడా ఆర్థిక స్వాతంత్రం రాలేదని, ఆచరణ ఆదర్శం మధ్య సంఘర్షణ జరుగుతూనే ఉందని, ఆర్థిక, రాజకీయ సామాజిక చైతన్యం ద్వారా సాధికారత సాధ్యంఅని, పూలే దంపతులు, స్త్రీ సంస్కరణ వాదుల సేవలు మరువలేనివి అని, మహిళా సేవలు విలువకట్టలేనివని తెలిపారు. విశ్రాంత తెలుగు ఆచార్యులు ఆచార్య కాత్యాయని విద్మహే మాట్లాడుతూ ఫలితమే 9వ ప్రణాళికలో మహిళా అధ్యయన కేంద్ర స్థాపన జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు బోధనా భోదనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## వేయి స్థంబాల గుడి రుద్రేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



హన్మకొండ వేయి స్థంబాల గుడిలో గురువారం నుండి 11వ తేది వరకు జరిగే శ్రీ రుద్రేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. వరంగల్ పశ్చిమ శానస సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శివరాత్రి మహోత్సవాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రముఖ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ, రాజ్యసభ సభ్యులు బండ ప్రకాష్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షుడు సైండ్ల శ్రీకాంత్, తోట పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త ఓ సైనికుల్లా పనిచేయాలి


**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*దేవరుప్పుల, మార్చి7 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమలగార్డెన్‌లో గురువారం మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించే విధంగా కృషిచేయాలని, కాంగ్రెస్‌పార్టీ బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని, గతంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, రాష్ట్రం అభివృద్ధికోసం చిత్తశుద్ధితో పనిచేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం మీద సీఎం రేవంత్‌రెడ్డి బురద చల్లాలని చూస్తున్నారని, రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎవరి సతానత ఏమిటో తెలుస్తుందని, దానికి ప్రతీ కార్యకర్త కష్టపడాలని, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వా సావిత్రి మల్లేశం, ఏల సోమసుందర్, చింతరవి, నవీన్, గాంధీనాయక్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# పంచాయతీ కార్యదర్శిపై భూ ఆక్రమణ దారుల దౌర్జన్యం

**- కార్యదర్శి నోటీసులు బేఖాతర్‌చేస్తూ నిర్మాణం**

**- అడ్డుకున్న కార్యదర్శిపై భూకబ్జాదారుల ఆగ్రహం**

*రఘునాథపల్లి, మార్చి7 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని 351సర్వేనంబర్‌లో అదే గ్రామానికి చెందిన చిలుముల రమణాకర్ అనే వ్యక్తి 59జీవో ప్రకారం 242గజాల గుట్టభూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇదే కాకుండా మరలా గుట్టభూమిని మొత్తం సుమారు 300గజాల వరకు ఆక్రమించుకుని ప్రహరీగోడ నిర్మాణం చేస్తున్నారని గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ యుగందర్‌కు గత వారం రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దీంతో అధికారుల ఆదేశాల మేరకు



పంచాయతీ కార్యదర్శి సదరు రమణాకర్‌కు నోటీసులు అందచేశారు. రమణాకర్ అనే వ్యక్తి అట్టి నోటీసులను బేఖాతర్ చేస్తూ గురువారం ప్రహరీ నిర్మిస్తుండగా పంచాయతీ కార్యదర్శి అడ్డుకోగా రమణాకర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు పంచాయతీ కార్యదర్శితోపాటు గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

**- ఫిర్యాదు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు..:**

గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ యుగంధర్‌కు వెల్ది గ్రామస్తులు భూమి కబ్జాకు గురవుతుందని, అట్టి భూమిని కాపాడాలని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.

**-హద్దులు ఏర్పాటు చేయకుండా అధికారుల నిర్లక్ష్యం..:**

వెల్ది గ్రామానికి చెందిన రమణాకర్ అనే వ్యక్తి తన ఇంటినిర్మాణంలో తనకు ఉన్న భూమికంటే ఎక్కువ భూమి ఆక్రమించుకుంటున్నాడని స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు ఫిర్యాదుచేసినా రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే రెవెన్యూ అధికారులు భూమి ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతోపాటు పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని గ్రామస్తులు తెలిపారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- పరీక్షకు 3503మంది విద్యార్థుల హాజరు**

**- 85విద్యార్థుల గైర్హాజరు**

*జనగామ టౌన్, మార్చి7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, గురువారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3503మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, గురువారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 3503మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 2480ఉండగా 2444మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 36మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1108మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1059మంది విద్యార్థులు హాజరు కాగా, 49మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 3588మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3503మంది విద్యార్థులు హాజరు కాగా, 85మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.63శాతం మంది హాజరైనట్లు తెలిపారు. గురువారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ స్టేషన్‌ఘన్‌పూర్ టీఎస్ ఆర్‌జెఏసీ, మోడల్ జూనియర్ కళాశాలలను సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు దేవరుప్పులలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామలోని ప్రెస్టన్ జూనియర్ కాలేజీతోపాటు జనగామలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలను సందర్శించారు.

## ఐదువేల కోట్లతో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**- జిల్లా అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మేనిఫెస్టోలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపర్చారని, కార్పోరేషన్‌ను రూ.5వేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. గురువారం నర్మెట మండల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రెడ్లలో అధికసంఖ్యలో కూలీలుగా ఉన్నారని, ఆర్థిక పరిస్థితులు సరిగా లేని కారణంగా పనికి ఆహార పథకంలో కూలీలుగా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెడ్లలో పేదరికం, నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నదని, విద్య, వైద్యం, వరకట్నంకోసం భూములు అమ్మి వ్యవసాయానికి దూరమవుతున్నారని తెలిపారు. ఉపాధిహామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, ఇందులో యాభైశాతం రైతులు, యాభైశాతం ప్రభుత్వం భరించాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో పాముకాటుతో కాని ఇతర కారణాలతో మరణించిన రైతులకు రూ.10లక్షల నష్టపరిహారం అందించాలని వెంకట్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆరుట్ల నర్సిరెడ్డి, మండల అధ్యక్షులు బండి రాంరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, పిన్నింటి రాజిరెడ్డి, బండి వీరారెడ్డి, పాతూరి కరుణాకర్‌రెడ్డి, నిమ్మ రాజిరెడ్డి, బర్రె సురేందర్‌రెడినడ, పాతూరి శేఖర్‌రెడ్డి, పాతూరి మాధవరెడ్డి, పాతూరి మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మండల సభ్యులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకోసం శ్రమిద్దాం

**-వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

*రఘునాథపల్లి, మార్చి7 ప్రభాతవార్త :*



త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా శ్రమిద్దామని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా కేంద్ర సాయుధ బలగాలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించేందుకు రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు కేంద్ర 58వ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ సిబ్బందితో వరంగల్ సీపీ ముచ్చటించారు. ఈసందర్భంగా కేంద్ర బలగాలు నిర్వహిస్తున్న విధులపై పోలీస్‌కమిషనర్ ఆరా తీయడంతోపాటు ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషన్ కేంద్రబలగాలకు పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలను రక్షిస్తూ ఇతర విభాగాలకు చెందిన అధికారులతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ కేంద్ర బలగాలకు తెలిపారు. కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన రైతులు

*జనగామ(చిల్పూర్), మార్చి7 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన రైతులు చిల్పూర్ గుట్ట ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో నియోకజవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఫతేపూర్ మల్లన్న గండికింద 900ఎకరాల పొలాలు ఉండగా నీరులేక పంటలు ఎండుతున్నాయని, ఎమ్మెల్యేకు మల్లన్నగండి కుంటలు కొత్తకుంటలు, బడుగు కుంట తూమ్‌కుంట, హనుమాన్ జల్‌కుంట, బూత్పుల్‌కుంటకు నీరు వదలిపెట్టాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫతేపూర్ సర్పంచ్ రూప్ల, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## కొడ్వటూరు ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*బచ్చన్నపేట, మార్చి7 ప్రభాతవార్త :*



మండలంలోని కొడ్వటూరులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దులగుట్ట ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ చైర్మన్‌గా గాలి కృష్ణ, డైరెక్టర్లుగా నిమ్మ కరుణాకర్‌రెడ్డి, గుంటుపల్లి హరికుమార్,ఆలేటి సిద్దిరాములు, బైరగోని కనకయ్య, ఈర్ల శివరాములు, వల్లాల సత్యనారాయణ, జంగిటి కళానయణి, నీలమధు, సానికరాజు, నూకల భూపాల్‌రెడ్డి, పోచంపల్లి శ్రీను చే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరు ఐకమత్యంతో పనిచేస్తూ ఆలయ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, కొమురవెల్లి ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, గిరికొండల్‌రెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, మాపసేట రవీందర్‌రెడ్డి, బండకింది హరిబాబు, జంగిటి నరేష్, దిడ్డిగ రమేష్, వేముల వెంకటేశ్, ఎండి.మసూద్, నూకల బాల్‌రెడ్డి, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, మల్లం శ్రీను, లక్ష్మయ్య, అర్చకబృందం మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, మార్చి7 ప్రభాతవార్త :*



మండలంలోని ఖిలాషాపురం గ్రామానికిచెందిన యామంకి రాధిక మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆమె భౌతికకాయానినన సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు, జడ్పీటీసీ బొల్లం అజయ్, మండల అధ్యక్షుడు వారాల రమేష్, బీఆర్ఎస్ నాయకులు గ్రామనాయకులు, కడియం యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మూలమలుపులతో ప్రమాదాలు

**-ఆందోళనలో ప్రయాణికులు**

**-పెంచి ఉన్న ప్రమాదం**

**-పలుమార్లు చోటుచేసుకున్న ప్రమాదాలు**

**-గాయాలపాలైన ప్రయాణికులు**

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త

దుగ్గొండి మండలంలోని పలు ప్రాంతాలలో మూలమలుపులు ఉంటంతో ప్రమాదాలు జరుగుతుండటం పలువురు ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా గిర్నిబావి సెంటర్ నర్సంపేట వరంగల్ పట్టణాల ప్రధాన రహదారిపై ఉండటంతో ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. గిర్నిబావి నుంచి నర్సంపేటకు వచ్చే ప్రధాన రహదారి గ్రామ సమీపంలో మూల మలుపులు ఉండటం వల్ల ఏడాదిలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ మూలమలుపుతో లారీ డీకొని ఒక వ్యక్తి మృతిచెందారు. గత సంవత్సరం మందపల్లి గ్రామానికి చెందిన కోల సురేషన ఎడ్ల బండిపైన వస్తుండగా వెనుక వైపు నుంచ ఆర్టీసి బస్సు డీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇటీవల ఓ వ్యక్తి ఇక్కడే ఉన్న కల్వార్టుకు డీకొని మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి టూవిలర్‌పై వెల్లా అదుపు తప్పి పడటంతో కాలు విరిగింది. ఇదే ప్రాంతంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అదుపు తప్పిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన పొదుపు సంఘం ఘనకుడు ఇదే ప్రాంతంలో అదుపు తప్పి ప్రాణాలు కోల్పోయారు. గిర్నిబావి నుంచి దుగ్గొండి వరకు ఆరు చోట్ల మూలమలుపులు ఉండటంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. గిర్నిబావి నుంచి దుగ్గొండి పోతుండగా తొగర్రాయి క్రాస్‌రోడ్డు వద్ద అనేక ప్రమాదాలు



సంభవించాయి. ఇటీవల కాలంలో ఇద్దరు వ్యక్తులు టూవిలర్‌పై నాచినపల్లికి పోయి వస్తుండగా మొరం కుప్పను ఢీకొని పడడంతో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఇదేచోట మరెంతో మంది ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా వెంకటాపురం నుంచి దుగ్గొండికి పోతుండగా గ్రామం మధ్యలో ఉన్న మూలమలుపులు అతి ప్రమాదకరంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దుగ్గొండి నుంచి లక్ష్మిపురం వరకు గల రహదారిపై మూడుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. దుగ్గొండి నుంచి నల్లబెల్లి ప్రధాన రహదారికి పొడువున మూడు చోట్ల మూలమలుపులు ఉండటంతో ఈ రంగాల్లోసైతం ప్రమాదాలు సంభవించాయి. మూలమలుపుల వద్ద ఆర్అండ్‌బి అధికారులు గాని ఆర్టీసి అధికారులు గానీ ఎలాంటి సూచిక బోర్డులు పెట్టక పోవడంతో ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద ప్రమాదాల సూచిలతో ఏర్పాటు చేసి బోర్డులు పెట్టి ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.




నర్సంపేట

చెన్నారావుపేట

దుగ్గొండి

నెక్కొండ

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని రీజియన్ కోఆర్డినేటర్ మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల్లో బుధవారం 5వ వార్షిక దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు వచ్చే విధంగా విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. మండలంలో టాపర్‌గా నిలువాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెల్లి పాఠాలు బోధించాలన్నారు. ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, రవికుమార్, రాజేందర్‌రెడ్డి, సుకుమార్, ప్రభాకర్, రాజు, సమత, రోజ, శారద, కోటి, కిరణన, సోమరాణి, కిరణ్, బషీరుద్దిన్, దేవేందర్, సందీప్‌కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు మండ చిన్న భద్రయ్య గౌడ్

**-ప్రథమ వర్ధంతిలో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కల్లపల్లి**

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త



గౌడ్ కులస్తుల ఐక్యత కోసం,వారి హక్కుల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మండల చిన్న భద్రయ్య గౌడ్ అందరి హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతాడని కాంగ్రెస్ పార్టీ కన్వీనర్,మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి రవీందర్ రావు కొనియాడారు.గురువారం ముత్తోజిపేటలో మండ చిన్న భద్రయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండ చిన్న భద్రయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గౌడ కులస్తుల మన్ననలు పొంది తలలో నాలుకల మెదిలిన మండ చిన్న భద్రయ్య మృతి చెంది గురువారానికి సంవత్సరం పూర్తి అయిన భౌతికంగా వారి మన మధ్యలోనే లేకున్నా అందరి హృతయాలలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండ రాజు, ఎంపిటిసి గంగిడి సాంబరెడ్డి, మూర సుమన్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు జయారపు అఖిల్, భూపతి కనకయ్య , దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజుపేట గ్రామానికి చెందిన 10మంది యువకులకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, జిల్లాప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాల్నె జగన్, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, పట్టణ కౌన్సిలర్ లునావత్ కవిత- వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలకు నూతన ధర్మకర్తల మండలి ఎంపిక

నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త






నెక్కొండలోని శ్రీరామాలయం రామలింగేశ్వర దేవాలయం నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు చేశారు. శ్రీరామాలయం చైర్మన్‌గా కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి సభ్యులుగా గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కొత్తకొండ గణేష్, రాపాక అనిల్, కొంగర హైమాతిలను ఎంపిక చేశారు. అలాగే ఆలయ అర్చకులు బి.వి.ఎన్ శాస్త్రీ, ఎక్స్ ఆఫీషియల్ సభ్యులుగా కొనసాగుతారు. అలాగే నెక్కొండ బొడ్రాయి దగ్గర ఉన్న శ్రీఅంజనేయస్వామి దేవాలయంనకు చైర్మన్‌గా బెజ్జంకి వెంకటేశ్వర్లు సభ్యులుగా సోమ సతీషర్రెడ్డి, దేవన బోయిన వీరస్వామి, కక్కెర్ల శ్రీనివాస్, కొలకనూరి యాకలక్ష్మిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ఆలయ అర్చకులు బి.భవి శాస్త్రి ఎక్స్ అఫిషియో సభ్యులుగా కొనసాగుతారు. ఈ సంర్భంగా రెండు ధర్మకర్తల మండలిలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిపాధన మేరకు నియామకం చేశారు.

# నారి శక్తి ఎంతో గప్పది

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ**

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త



సమాజంలో మహిళల శక్తి ఎంతో గొప్పదని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ణాటి పార్మతమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్మతమ్మ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలు ఎంతో అభివృద్ధిని సాధించారని అన్ని రంగాలలో తమ ప్రాధాన్యతను చూపుతూ మహిళా సాధికారతను సాధించుకున్నారన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులకు సమానంగా రాణిస్తున్నారన్నారు. ఉత్తమ సమాజ నిర్మానానికి మహిళల శ్రమ ఎంతో దోహదపడుతుందన్నారు. దేశంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మహిళలకు ఎంతో స్వేచ్ఛనిచ్చి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించిందన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పాలనలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. భవిష్యత్‌లో కూడా మహిళలు సంఘటితంగా ఉండి అనేక హక్కులతో పాటు చట్ట సభల్లో స్థానాలను పదిలం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా శక్తి తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని భవిష్యత్‌లో కూడా మహిళలందరు ఏకతాటిపై నడువాలన్నారు. నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, బిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, రూరల్ అధ్యక్షులు సాంబలక్ష్మి, మహిళా నాయకురాలు లావణ్య పద్మబాయి, శ్రీలత తోపాటు దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం, సంగెం, గీసుగొండ మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్లు పాల్గొన్నారు.

## లింగగిరి పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 7,ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం మా పాఠశాల ఎంపిపిఎస్ లింగగిరిలో గురువారం సెల్ఫ్‌గవర్నమెంట్ డే జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా డి.అంజలి, హెచ్ఎం ఉపాధ్యాయులుగా డి.సాత్విక, ఎస్.రాంచరణ్, బి.సంతోష్, కె.రోహిత్, బి.ప్రవచన్ అంజిల్, కె.గౌతవ్, బి.వర్షిని వ్యవహరించారు.అటేండర్‌గా సాయిక్రిష్ణ వ్యవహరించాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయుడు పి.కట్టస్వామి, మరియు ఉపాధ్యాయులు ఏ.చంద్రభాన్ రాజ్, బి.జయశ్రీ మరియు ఏఎస్ ఎస్‌డి రహిమత్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*టేకుమట్ల, మార్చి 07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) ఎమ్మార్సీ భవనంలో తహశీల్దార్ కే విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మండలంలోని అర్హులైన 30 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష 116 విలువ



కలిగిన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మండలంలోని సోమనపల్లి ఆరేపల్లి గుమ్మడవల్లి రామకృష్ణాపూర్ (వి) గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకం ద్వారా అన్ని గ్రామాలలో 10లక్షల రూపాయల విలువగల పనులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణారవు. శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గడిచిన 90 రోజులలో నాలుగు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశామని గత జూలై మాసంలో కురిసిన అతి భారీ వర్షానికి 124 చెరువులు తెగిపోగా అతి భారీ వర్షానికి 124 చెరువులు తెగిపోగా వాటిని మంజూరు చేయించామని టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలివాగు పై ఉన్న బ్రిడ్జి కూలిపోవడంతో ఇబ్బంది పడుతున్న ప్రజల సౌకర్యార్థం ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి కాంట్రాక్టర్కు టెండర్ ఇప్పించామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఇందిరమ్మ రాజ యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో గ్రామాలలోని మౌలిక సదుపాయాలైన అందర్గత సిసి రోడ్లకు నిధులు మంజురూ చేసి పనులు ప్రారంభించి ప్రభుత్వం తన చిత్త శుద్ధిని చాటుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఉమ్మడి చిట్యాల మండల మాజీ వైస్ ఎంపిపి సట్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య ఆరుపల్లి మాజీ సర్పంచ్ గజ్జ సుజాత రమేష్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తిరుమల క్రాంతి గౌడ్, దుబ్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు పోలు దాసరి రాజేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కుర్రె ప్రభాకర్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.




## అదనపు కలెక్టర్‌కు ఆప్ నేతల వినతి

*భూపాలపల్లి రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.. ఆప్ నేతలు గురువారం వినతి పత్రాన్ని అందించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జీ నాగుల అరవింద్ నేతృత్వంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులందరికి లేబర్ అడ్డాను, కార్మిక కుటుంబ సభ్యులకు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వసంత్ తతదితరులు పాల్గొన్నారు.

# నేడు కోట గుళ్ళులో శివ కళ్యాణ మహోత్సవం

**-మూడు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణ**

**-పరిరక్షణ కమీటి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**-ముఖ్య అతిథిలుగా హాజరు కానున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

*గణపురం, మార్చి 07, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్లు ముస్తాబయ్యాయి. కోట గుళ్ల పరిరక్షణ కమిటీ వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నేడు శుక్రవారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.



సాయంత్రం ఏడు గంటలకు శివ కళ్యాణ మహోత్సవం జరగనుంది. కళ్యాణ మహోత్సవక్రతువును ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మినరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించనున్నారు. శివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పర్వదినం అనంతరం శనివారం ఉదయం స్వామి వారికి మహా అన్న పూజ ఆదివారం సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతులతో పాటు పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ ప్రసాద్ భూపాలపల్లి జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపుతులు భూపాలపల్లి సిఐ దుమ్మాటి నరేష్ కుమార్ లక్ష్మి పెద్దపల్లి ధర్మారం తహశీల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు హాజరుకానున్నారు. శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## మునిసిపల్ నూతన వైస్ చైర్మన్‌గా హరీష్‌రెడ్డి

*భూపాలపల్లి రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:*

మునిసిపల్ నూతన వైస్ చైర్మన్‌గా గండ్ర హరీష్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం జరిగిన ఎన్నికలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, గతంలో మునిసిపల్ వైస్ చైర్మన్‌గా పని చేసిన కొత్త హరిబాబు కొద్ది నెలల కిందట తన పదవీకి రాజీనామ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ హరీష్‌రెడ్డికి వైస్ చైర్మన్ పదవి దక్కింది. కాగా, ఈ వైస్ చైర్మన్ నూతన కమిటీ ఎన్నికకు కాంగ్రెస్ సభ్యులకు సరిపడా కోరం లేకపోవడంతో వారు సమావేశానికి పూర్తిగా గైర్హాజరు అయ్యారు. నూతనంగా ఎన్నికైన హరీష్‌రెడ్డి అంబేద్కర్, జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి అంబేద్కర్ కూడలీలో సంబరాలు జరుపుకున్నారు.

## కోట గుళ్ళ గణపేశ్వరుడకి రూ.30 వేలతో పట్టు వస్త్రాల బహూకరణ

*గణపురం మార్చి 07 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవని సహిత గణపేశ్వారాలయం కోటగుళ్ళ గణపేశ్వర స్వామి వారికి గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిలి సూర్యమ్మ రమేష్ చందర్ రెడ్డ దీప్తి సాధన్‌రెడ్డి దంపతులు రూ. 30వేలతో స్వామి వారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రతి ఏడు స్వామి వారికి సంవత్సరానికి సరిపడా వస్త్రాలను బహుకరించడం ఆన వాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాధాలను అందజేశారు. ఆలయానికి పట్టు వస్త్రాలను బహుకరించిన పింగిలి కుటుంబ సభ్యులకు గోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# లోడింగ్ అన్‌లోడింగ్ నూతన కమిటీ ఎన్నిక

**- ఏకగ్రీవంగా ఎన్నికైన బౌతు విజయ్‌కుమార్**

**- ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

*భూపాలపల్లి రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:*



భూపాలపల్లి లోడింగ్ అన్‌లోడింగ్ నూతన కమిటీ ఎన్నిక గురు వారం జరిగింది. ఈ ఎన్నికలో భూపాల పల్లి మునిసిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లికి చెందిన బౌతు విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. అలాగే, ప్రధాన కార్యదర్శిగా సెగ్గం రాజబాబు, ఉపాధ్యక్షులుగా దుర్గం భిక్షపతి, కోశాధికారిగా పోలవేని రమేష్, సహాయ కార్యదర్శిగా ఎండీ అల్లీ సాహేబ్, ఆర్గనైజర్‌గా బొద్దుల రాజమౌళి, కమిటీ సభ్యులుగా కోడెపాక కొమురయ్య, తిప్పని రవిందర్, గుమ్మడి శ్రీనివాస్, పొనగంటి కొమురయ్య, జాడి రాజయ్యలు ఎన్నికయ్యారు.

**– అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

నూతనంగా ఎన్నికైన లోడింగ్ అన్‌లోడింగ్ కమిటీని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బౌతు విజయ్‌కుమార్ నేతృత్వంలో మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు.. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బౌతు విజయ్‌కుమార్‌తో పాటు కమిటీ సభ్యులకు స్వీటు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

మహబూబాబాద్
మరిపెడ
కురవి
గార్ల

# జాతరకు ఏర్పాట్లు పూర్తి

కురవి,మార్చి7,ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ఘనంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ టెంట్లు, భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మొదటి రోజు అంకురార్పణ జరుగగా నేడు మహాశివరాత్రి స ందర్భంగా ఉదయం 4గంటల నుండి స్వామివారి దర్శనం, సాయంత్రం





4గంటలకు స్వామివారికి పూర్ణాభిషేకం, రాత్రి 12గంటల వరకు పార్వతి రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు, నిర్వహించబడును. రాత్రి 12.30గంటలకు భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణం జరుగును. 9వ తేదీ నుండి 10వ తేదీ వరకు అభిషేకాలు, నిత్యప్రాసన, బలిహారణ, సాయంత్రం హోమం నిర్వహిస్తారు. 11వ తేదీన స్వామివారికి అభిషేకాలు, కురవి పెద్దచెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తారు. 13న అభిషేకాలు, నిత్యప్రాసన, బలిహారణ, రథోత్సవం, 14న పూర్ణాహుతి, బండ్లు తిరుగుట, పారువేట, 15న దీపోత్సవం, వసంతోత్సవం, పెద్దచెరువు నందు త్రిశూల స్నానం, సాయంత్రం ఏకాంత సేవ, సద్యం నాగవెల్లి, 16న స్వామివారి పవళింపు సేవ, 20న పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం, 22న పదహారు రోజుల పండగు నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## ప్రభుత్వ దవాఖానాలోనే మెరుగైన వైద్యం

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త



ప్రైవేట్ దవాఖానాలకు దీటుగా ప్రభుత్వ దవాఖానాల్లోనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. గురువారం పిహెచ్‌సిలో అనేపురం గ్రామానికి చెందిన గర్భిణీ అనూషకు నార్మల్ డెలివరీ చేశారు. అనంతరం మదర్ చైల్డ్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని హంగులతో ప్రభుత్వ దవాఖానాలో ఆధునిక పరికరాలు పరిజ్ఞానంతో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట డాక్టర్ మానస, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ పురుషుల పొదుపు సమితి నూతన కమిటీ ఎన్నిక

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త

ఆదర్శపురుషుల పొదుపు సమితి నూతన అధ్యక్షుడిగా తోకల రత్నాకర్‌ను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మందపల్లి, గిర్నిబావి ఆదర్శ పురుషుల సంఘం పొదుపు సమితి 27వ వార్షిక మహాసభ బుధవారం జరిగింది. ఉపాధ్యక్షుడిగా లడే మోహన్‌రావు, పాలకవర్గం వీరంటి రమేష్, సతీష్, యార మహేందర్, నంగునూరి సాంబయ్య, చీకటి కృష్ణ, నిరంజన్, దేవుల్లపల్లి రాజు, పోషాలు, అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డి, చారి, ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు. గణకులు ఇజ్జగిరి యశ్వంత్, వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సహకార చైర్మన్ లక్ష్మణ్, సహవికాస ధర్మకర్త ధర్మావతి, సహవికాస డీఈవో రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి7,ప్రభాతవార్త




మానుకోటలో ప్రధాన సమస్య అని మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపియం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎప్పుడు లేని విధంగా ఫిబ్రవరి మాసంలోనే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నీటి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామి ఇచ్చి హామిని తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికే మానుకోట పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీటి వాటాలో 40శాతం మాత్రమే ఉపయోగించుకోవాలన్నారని ఇదే జరిగే పట్టణం మొత్తం తీవ్ర నీటి సమస్య ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సమస్య పరిష్కరించాలని లేనియోడల మున్సిపాలిటిని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, నాయకులు రాజు, హేమ, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన నూతన ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కెకన్



మహబూబాబాద్,మార్చి7,ప్రభాతవార్త

ఇటీవల మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్‌నాథ్ కెకన్ గురువారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు.

## గృహహింస,వరకట్నం కేసులో వ్యక్తికి జైలుశిక్ష, జరిమానా

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త



గృహహింస, వరకట్నం వేదింపుల కేసులో తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒకరికి రెండు సంత్సరాల జైలుశిక్షణతో పాటు జరిమానాను విదించడం జరిగిందని ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తూ 2015సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన ఏడవెల్లి సజితరెడ్డి మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై వై.కృష్ణకుమార్ కేసు నమోదు చేయగా కేసు విచారణ నిమిత్తం అప్పటి ఎస్సై బాబులాల్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. గణేష్ ఆనంద్ వాదించారని కేసు పుర్వాపరాలు పరిశీలించిన జడ్జి మట్ట సరిత నిందితుడు ఎడవల్లి వెంకటరమణారెడ్డికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 5000జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మరిపెడ,మార్చి7,ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీతోనే గిరిజన తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందు తాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఉపాధిహామి పథకం ద్వారా రూ. 10లక్షల నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధిలో దూసుకపోతున్నాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న గ్యారెంటీలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దరావత్ బుజ్జి, బద్దునాయక్, మాజీ ఎంపిటిసి వీరయ్య, ఎపివో మంగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, యాదగిరి, చాందిని షరీఫ్, అప్పన్న, వీరన్న, నాగరాజు, ఉపేందర్, సోములునాయక్, బాలునాయక్, వెంకటరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించాలి

**-అతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు**

**-సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లిమా**

మహబూబాబాద్,మార్చి7,ప్రభాతవార్త

సమాజంలో ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లిమా అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ మొదటగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నా తల్లి కష్టపడి నన్ను చదివించారని దానికి ప్రతిఫలంగా ఈ రోజు నేను ఈ హోదాలో ఉన్నానంటే దానికి నా తల్లి కష్టమే కారణం అన్నారు. ఈ సందర్భంగా నా తల్లికి ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. మహిళలు సమాజంలో గుర్తింపబడాలంటే చదువే ప్రధానమని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహిస్తే సమాజంలో మనకంటు ఒక గుర్తింపు లభిస్తుందన్నారు. మనల్ని చూసి ఇతరులు



ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. మహిళలందరు కలసికట్టుగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇతరులకు మంచి చేకున్నా పర్వాలేదు కాని చెడు చేయరాదన్నారు. ప్రతి ఒక్కరితో ప్రేమతో మాట్లాడుతూ నా వృత్తిని కొనసాగిస్తున్నానన్నారు. మనం ఎంతటి హోదాలో ఉన్నా మన మూలాలను మరిచిపోరాదని ప్రతి ఒక్కరు దీనిని గుర్తుపెట్టుకోవాలన్నారు. నేను ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఇంకా నిర్వహిస్తూనే ఉంటానని కష్టం అంటే ఎంటో నాకు తెలుసని అందుకు తగ్గట్టుగానే ఇతరులతో నడుచుకుంటానని అన్నారు.

## వెల్తుర్లపల్లె పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

వెంకటాపూర్, మార్చి 7, ప్రభాతవార్త

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్ ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించి ఉపాధ్యాయులను ఆశ్చర్యచకితులను చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో



ప్రధానోపాధ్యాయురాలుగా ఎనుముల అక్షయ, పీఈటీగా ముంజమ్ సంజయ్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రజని, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

వాజేడు, మార్చి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అరకేజీ గంజాయి దొరికిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వెంకటాపురం సీఐ బండారు కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జగన్నాథపురం వై జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చత్తీస్‌ఘడ్ భూపాలపట్నం నుండి వెంకటాపురం వెళ్తున్న బస్సు సీజీ 17 కెఆర్ 2636 ని ఆపి తనిఖీ చేయగా, అందులో ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని అదుపులోకి తీసుకొని వివరాలు అడుగ్గా బోనగిరి సాయికుమార్, తాటి రఘుని తెలిపారు. వారి వస్తువులను తనిఖీ చేయగా, .05 కేజీల గంజాయి దొరికిందని తెలిపారు. వీరిద్దకీ గంజాయి తాగే అలవాటు ఉందని, దాని ద్వారానే ఇరువురు స్నేహితులైయ్యారని ఇక్కడ గంజాయి దొరక్కపోవడంతో



చత్తీస్‌ఘడ్, బీజాపూర్‌కు వెళ్లి గంజాయి అక్కడ కొనుక్కొని తిరిగి వస్తుండగా, తనిఖీల్లో పట్టు బడినట్లు సిఐ తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. వీరి వద్ద నుండి ఒక గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దని, గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన, వినియోగించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కుమార్ తెలిపారు. తనిఖీల్లో వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త అధికారులకు కలెక్టర్ ఆదేశం

### జ్వర పీడిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్

వాజేడు, మార్చి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఉదయం సందర్శించారు. గత కొంత కాలంగా గుమ్మడిదొడ్డి గ్రామంలో అంతు చిక్కని వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్తులను పరామర్శించారు. గత కొంత కాలంగా గ్రామంలో జ్వరం, కీళ్ల నొప్పులతో





బాధ పడటానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వైద్య సిబ్బందిని ఇంటింటికి సర్వే చేయించి రక్త నమూనాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్ పరీక్షలు పరిశీలించి స్వయంగా రక్త నమూనాను ఇచ్చారు. సంబంధిత వైద్యాధికారులతో గుమ్మడి దొడ్డిలో ప్రబలుతున్న ఈ వ్యాధిపై వైద్యులతో చర్చించారు. గ్రామస్తుల వైద్య రిపోర్టులను స్వయంగా పరిశీలించి బయో టెస్ట్‌లు చేయాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని అరుణాచలపురం వద్ద దెబ్బతిన్న జాతీయ రహదారిని పరిశీలించారు. స్థానికులు జాతీయ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో విపిన్, వైద్య నిపుణులు సతీష్, వైద్యాధికారులు డా. మహేందర్, డా. మధుకర్, డా. రాహిల్, డా. నిఖిల్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపివో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో అమే సేవలు

ఆత్మకూరు, మార్చి ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలో ప్రధాన పదవుల తోపాటు గ్రామ స్థాయిలో మహిళ ప్రజాప్రతినిధులు ఎక్కువగానే ఉన్నారు ఎంపిపి,జెడ్పిటీసీ తోపాటు గ్రామాల్లోను వివిధ పదవుల్లో మహిళలు ప్రజాప్రతినిధులు ఎక్కువగానే ఉన్నారు.వీరంతా సమర్థవంగా విధులు నిర్వర్తిస్తూ విజయవంతమైన పాలన సాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఎప్పుడు లేని విధంగా మండల స్థాయిలో రెండు ఉన్నత పదవుల్లో మహిళలు వుండడం తమకు ఎంతో సంతోషంగా వుందని స్థానిక మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నూతనకల్,7మార్చి,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల తాళ్ల సింగారం,యడవల్లితోపాటు పలు ప్రాథమిక పాఠశాలల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. .వారి వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి.చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ బానాల సత్యనారాయణ రెడ్డి తమ సొంత ఖర్చులతో బహుమతులను అందజేయడాన్ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎండి ఆజిమొద్దిన్ రేపాకలి గయ్య, జలగంక్రాంతిప్రభ,శ్రావణి, భిక్ష మయ్య,ంమా చారి,సైదులు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.



## నూతన తహసీల్దార్‌గా జగదీశ్వర్

ఏటూర్‌నాగారం,మార్చి 07, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల నూతన తహసీల్దార్‌గా జి. జగదీశ్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రుగొండ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏటూరునాగారం తహసీల్దార్‌గా నియమితులయ్యారు.



# తొర్రూరు వార్త

## ప్రజా పాలన సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి

కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాల్లో ప్రస్తుతం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు కాని వారు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి కోరారు. ఉచిత విద్యుత్ పథకం కింద మంజూరు రాని ధరఖాస్తుదారులు తమ ప్రజా పాలన ధరఖాస్తు రశీదులతో పాటు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లతో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ పొందేందుకు ధరఖాస్తు చేసుకున్నవారికి ఆ అవకాశం రాకపోతే కూడా సేవా కేంద్రాలకు వెళ్లి తమ వివరాలను అందజేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రానంతవరకు ఈ సేవా కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు.

## ఎన్‌వైసి ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆటల పోటీలు నిర్వహించారు. బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ పేరుతో నిర్వహించిన ఈ క్రీడల్లో కబడ్డీ, రన్నింగ్, వాలీబాల్, షార్ట్‌పుట్ ఆటలు ఆడించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి రాణించాలనే లక్ష్యంతో ఈ ఆటల పోటీలు నిర్వహించినట్లు ఎన్‌వైసి ప్రతినిధులు తెలిపారు. ఈ ఆటలపోటీల్లో ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనగా పాఠశాల ఉపాధ్యాయులు క్రీడలను పర్యవేక్షించారు.



## మండల పరిషత్‌లో మహిళా దినోత్సవం

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పరిధిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రపంచంలో నేడు



మహిళల పాత్రపై పలువురు మాట్లాడారు. అనంతరం మహిళా పంచాయతి కార్యదర్శులు, ఐజీఎస్ మహిళా సిబ్బంది, కార్యాలయ మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం ముఖ్య అతిథిగా పాల్గొనగా ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి, ఎంపిఓ చంద్రమోహన్, సూపరిండెంట్ కరణ్‌సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేరూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

వాజేడు, మార్చి 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పేరూరులో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం సీఐ బండారు కుమార్ మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పేరూరు పోలీసులు సీఆర్‌పిఎఫ్ బృందాలు సంయుక్తంగా గ్రామంలో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్ఐ రమేష్, వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు, సివిల్ మరియు సీఆర్‌పిఎఫ్ బృంధాలు పాల్గొన్నాయి.

# శివాలయంలో భక్తి శ్రద్ధల మధ్య హోమాలు

## నేడు శివపార్వతుల కళ్యాణోత్సవం

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలోని యాగశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వేదమంత్రాల ఘోషతో అర్చకులు తమ ఆధ్యాత్మిక తంతును కొనసాగించారు. గురువారం ఉదయం సుప్రభాత సేవతో కైంకర్యాలు ప్రారంభం కాగా ఆ వరపరలో శైవతారాధ్యసేన, మూర్తి దేవతాభిషేకాలు, రుద్ర, చండీ, నవగ్రహ, యోగినీ భైరవి హోమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధల మధ్య హోమ క్రతువులు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేపట్టారు. రాత్రి వేళ అర్చనలు, ప్రసాద వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. ఇదిలా ఉండగా ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి సంబంధించిన అన్ని ముందస్తు వేడుకలను నిర్వహించడంతో పాటు కళ్యాణం తర్వాత ఆలయ కాపరి వీరభద్రహెచ్చరిక విన్యాసాలు, అర్ధరాత్రి సమయంలో శివలింగోద్భవ వేడుక, ఆ తర్వాత జాగరణ ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కళ్యాణోత్సవానికి భక్తులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు.






## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

### ఈనెల 10 నుండి గ్రామసభలు

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలో గతేడాది జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రక్రియ కొనసాగనుంది. ఈమేరకు మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో ఈనెల 10 నుండి మూడు దశల్లో గ్రామసభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.6.90 కోట్ల నిధులతో చేపట్టిన పనులపై ఈ సామాజిక తనిఖీ జరగనుంది. రెండు రోజుల క్రితమే సామాజిక తనిఖీ బృందాలు మండలానికి చేరుకోగా రికార్డులను వారికి అందజేసే ప్రక్రియ గురువారం సాయంత్రం వరకు కొనసాగింది. అదేరోజు సామాజిక తనిఖీ బృందాలు సంబంధిత రికార్డులతో వారికి కేటాయించిన గ్రామాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. మొత్తం 13 బృందాలు ఈ తనిఖీలో పాల్గొననున్నట్లు అధికారులద్వారా తెలిసింది. ఇజీఎస్ నిధులతో గత సంవత్సరం ప్రధానంగా సిసి రోడ్లు, మట్టి రోడ్ల నిర్మాణాలతో పాటు కాంటూరు కందకాలు, చెరువుల్లో పూడికతీత పనులు, ప్లాంటేషన్ పనులు, పంట కాలువల పనులు చేపట్టినట్లు ఎపిఓ బన్సిలాల్ తెలిపారు. ఉపాధి పనుల కొరకు వెచ్చించిన నిధులు రూ.6.90 కోట్లలో రూ.60 లక్షల వరకు మెటీరియల్ కాంపోనెంట్ కింద ఉండగా మిగతా మొత్తం వేజ్ కాంపోనెంట్ కింద ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈనెల 10 నుండి 18 వరకు మూడు దశల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన అనంతరం చివరగా ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఓపెన్ ఫోరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం కొంతకాలం పంచాయతి కార్యదర్శులు, కొంతకాలం క్షేత్ర సహాయకుల ఆధ్వర్యంలో ఇజీఎస్ పనులు కొనసాగగా ఈ సామాజిక తనిఖీలో ఏయే గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు వెలుగు చూడనున్నాయోనని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వేలుబెల్లి పాఠశాలలో స్వయంపాలన

కొత్తగూడ మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని వేలుబెల్లి హైస్కూల్లో స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యాంశాలలోని పాఠాలను తోటి విద్యార్థులకు బోధించడాన్ని ఉపాధ్యాయులు పరిశీలించి వారి బోధన మెచ్చి వారికి తగిన బహుమతులు అందజేశారు. హెచ్ఎంగా ఎస్.తేజశ్రీ, ఎంఈఓగా ఎ.సిరి, డీఈఓగా పి.వర్షిత, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పావని, దివ్య, ఉపాధ్యాయులు జయసుధ, రాంచందర్, కృష్ణమూర్తి, ప్రమీల, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కొత్తగూడ మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని పోగుళ్ళపల్లి జెడ్పీ హైస్కూల్లో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు అనేక రంగాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, మహిళలు సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొని మంచి స్థానాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఇ రాణి,సిహెచ్ బేబి,పుష్పనీల, లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్,సుమన్, సుధకార్, రాజ్‌కుమార్,నర్సయ్య,సాంబయ్య,రాంబాబు,జుమ్మాలాల్,కొమురయ్య,ఆనంద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల దుకాణం వద్ద చోరీ రూ.42 వేలు మాయం

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

పండ్లు కొనే పేరుతో పండ్ల దుకాణం వద్దకు వచ్చిన వ్యక్తి అదను చూసి ఆ దుకాణంలోని గల్లపెట్టెను ఎత్తుకెళ్లిన సంఘటన గురువారం సాయంత్రం గూడూరు మండల కేంద్రంలో జరిగింది. బాధితులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఇండ్ల రజిత నిర్వహిస్తున్న పండ్ల దుకాణం వద్ద ఈ సంఘటన జరిగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గిరాకీ ఎక్కువగా ఉంటుందని దుకాణం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసుకొని పండ్లు విక్రయిస్తున్నారు. గురువారం సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఓ వ్యక్తి పండ్లు కొనేందుకు వచ్చి తాము బిజీగా ఉన్న సమయంలో అదను చూసి దుకాణంలో ఉన్న గల్లపెట్టెను ఎత్తుకు వెళ్లాడని, అందులో రూ.42 వేలు ఉన్నాయని రజిత విలపిస్తూ తెలిపింది. ఈ సంఘటనపై పోలీసులకు మౌఖిక సమాచారం ఇచ్చినట్లు రజిత తెలిపింది.

## లింగవివక్ష రూపు మాపేందుకు కృషి చేయాలి

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త

సమాజంలో కొనసాగుతున్న లింగవివక్షతను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, ప్రభుత్వాలు సహకరించాలని గూడూరు ఐసిడిఎస్ పిఓ నిలోఫర్‌అజ్మీ కోరారు. మండలంలోని గాజులగట్టు గ్రామంలో అక్కడి అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సిడిపిఓ మాట్లాడుతూ స్త్రీ సంక్షేమం, శిశు రక్షణ కొరకు ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను, వాటిని నిర్వహిస్తున్న సంస్థల గురించి సిడిపిఓ వివరించారు. లింగ వివక్షను దూరం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న బేటి బచావో..బేటి పడావో కార్యక్రమం మహిళాలోకానికి ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. భృణ హత్యలను, బాల్య వివాహాలను నివారించాలని కోరారు. సిడిపిఓను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిపి ప్రత్యేకాధికారి, కార్యదర్శి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గూడూరు బాలికల ఉన్నత పాఠశాలలో, మండలంలోని పడమటితండాలో గురువారం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.




## మహాశివరాత్రికి ముస్తాబైన గుండం గుడి

కొత్తగూడ మార్చి 7 ప్రభాతవార్త

పాఖాల అడవులలో ప్రసిద్ధి చెందిన గుండం రాజరా జేశ్వరాలయం మహాశి వరాత్రి వేడుకలకు ముస్తాబైంది. పాఖాల చెరువు ఒడ్డున కాకతీయ రాజులకాలంలో రాతితో నిర్మించిన శివాలయం పాఖాల, గుండం చెరువుల మధ్యలో ఉంది. ఈ ఆలయ ప్రదేశం ప్రకృతి అందాల నడుమ భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని గుడి ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమ శక్తి కొలది వస్తురూపేనా ధన రూపేనా సహాయం చేసిన వారికి కోటి యజ్ఞ పుణ్యఫలం సప్త జన్మపుణ్యఫలం కలుగుతుంది. ఇది మన వేద పురాణాలలో అష్టాదశ పురాణాలలో లిఖించబడిఉందని పెద్దలు చెపుతారు. కోరిన కోరికతీర్చే రాజరాజేశ్వరుడు కొలువై ఉన్నకొంగుబ గారంమైన ఈ శాలయంలో నిర్వ హించనున్న మహాశివరాత్రి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గుండం గ్రామస్తులు కోరుతున్నారు.



# బావిలో పడి ఒకరి మృతి

కేసముద్రం, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని పెనుగొండ గ్రామంలో నలమాస ప్రకాష్ (45) అనే వ్యక్తి బావిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ప్రకాష్ తన పెదనాన దశదిన కర్మల సందర్భంగా స్నానం చేసేందుకు బావిలోకి దూకాడు. బావిలో నీళ్లు తక్కువగా ఉండి పూడిక మట్టి ఎక్కువగా ఉండడంతో ప్రకాష్ తల అందులో కూరుకుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్థానికుల సహాయంతో బయటకు తీసారు. కాగా ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## గంగమ్మ గుడిలో నేడు మహాశివరాత్రి వేడుక

గంగారం, మార్చి 7, ప్రభాతవార్త



గంగారం మండలకేంద్రం శివారులోని గుట్టపై ఉన్న గంగమ్మ గుడి ఈనెల 8న మహాశివరాత్రి వేడుకలకు సిద్దమైంది. గుడి ప్రాంగణమంతా రంగు రంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. గుట్టపై ఉన్న గుడిలో శివలింగాన్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పూజారులు జెజ్జరి లక్ష్మీనర్సమ్మ, సిద్దబోయిన ముత్తయ్యలు తెలిపారు. శివరాత్రి సందర్భంగా గంగమ్మతల్లి ఊరేగింపు వేడుక అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. గుడికి వచ్చే భక్తులు శివరాత్రి సందర్భంగా ఉపవాసాలు ఉండి తాము కోరిన కోర్కెలు తీర్చాలని గంగమ్మతల్లిని వేడుకుంటారు. ఆరోజు రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. రాత్రంతా జాగరణ చేసి ఆ తెల్లవారి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.

## దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

కొత్తగూడ మార్చి 7 ప్రభాతవార్త

ఐసిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక చర్చి ప్రాంగణంలో దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేసారు. ఐసిఎం డిస్ట్రిక్ అసిస్టెంట్ బి సేవియా నాయక్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న 13 మంది వికలాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, టిపిసిసి చల్లా నారాయణరెడ్డి, జిల్లా నాయకులు సుకరబోయిన మొగిలి, రాజు సారంగం, పాస్టర్ సిహెచ్ రవి, ఎంటి జి సత్యం తదితరులు పాల్గొన్నారు.



# నేడు మహాశివరాత్రి మహోత్సవం

**-తెలుపుమయం కానున్న ఆలయ పరిసర ప్రాంతం**

**-సాయంత్రం 4:35నిమిషాలకు ముక్తీశ్వర శుభనందల కళ్యాణ వేడుక**

**-హాజరుకానున్న ఐటీ, రెవెన్యూ శాఖ మంత్రులు**

*కాళేశ్వరం, మార్చి 7, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కాళేశ్వర ఆలయంలో గురువారం నుండి మంగళ వాయిద్యాలతో దీపారాధన గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాసనం రక్షాబంధనం ధీక్ష వస్త్రాధార రుత్వి గ్వర్జన మృత్యాంగణంతో మొదలై రాత్రి 8గంటలకు ఆలయ అర్చకులు గ్రామస్థులు, భక్తుల మధ్య నుండి స్వామివారి ఊరేగింపు ఎదరుకోలు సేవ కార్యక్రమాలతో ముగిసింది.

**-నేడు శ్రీ ముక్తీశ్వర శుభానందల కళ్యాణ మహోత్సవం**

నేడు సాయంత్రం 4:35నిమిషాలకు శ్రీ ముక్తీశ్వర శుభానందలకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అక్షతరోహనం, రాత్రి 8గంటలకు ప్రసిద్ధ





కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 12గంటలకు లింగోద్భవ పూజ అనంతరం చండీ హోమం కాలరాత్రి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**-నేడు ఇద్దరు మంత్రుల రాక..**

మహాశివర్త్రారి ఉత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 4:35నిమిషాలకు నిర్వహించే శ్రీ ముక్తీశ్వర శుభానందల కళ్యాణ మహోత్సవానికి ఇద్దరు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరౌతున్నట్లు తెలిపారు.

-శివ కళ్యాణం రూ.1,000/- మహాశివరాత్రి దైవ దర్శనానికి వచ్చే భక్తులు శివ కళ్యాణం జరిపించాలంటే రూ.1,000/- చెల్లించి రసీదు పొందాలని ఆలయ అధికారుల తెలిపారు.

**-ఎల్ఈడి తెర ఏర్పాటు..**

కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నేరుగా వీక్షించని భక్తులకు ఎప్పుడూ లేని విధంగా ఈసారి ఆలయ ప్రాంగణంలో కళ్యాణాన్ని సాధారణ భక్తులు వీక్షించడానికి తెర ఏర్పాటు చేశారు.

# నీతి అయోగ్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ వెబ్‌సైట్ ప్రారంభం

*మహబూబాబాద్,మార్చి 7,ప్రభాతవార్త*

నీతి అయోగ్ ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ పోర్టల్‌ను గురువారం న్యూఢిల్లీ నుండి కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్, ఐటిశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టోప్పో, సంబందిత అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి అయోగ్ ఆధ్వర్యంలో దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పథకాలలో మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం ఎంపిక అయిందన్నారు. ఆ మండలంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందు తున్న వైద్య, విద్య, బలవర్ధక ఆహారం, త్రాగునీరు, పరిశుభ్రత, బహిరంగ మలమూత్ర విసర్జన నీషేద లక్ష్యాలు తదితర 49పారామీటర్లలో సేవలు లక్ష్యాలను పూర్తిచేయుటకు కృషిచేయాలన్నారు. ఈ వెబ్ పోర్టల్ ద్వారా దేశంలో ఇతర ప్రాంతాలలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అనే



అంశాలను తెలుసుకోవచ్చని తద్వారా మరింత వేగంగా పనిచేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ పురుషోత్తం, డిపివో హరిప్రసాద్, డిఎంహెచ్‌వో అంబీరష, డిఈవో రామారావు, డిపిఓ అభిమన్యు, సంబందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లే నా బలం, బలగం

**-మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత**

*మరిపెడ,మార్చి 7,ప్రభాతవార్త*



మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని డోర్నకల్ ప్రజలే నా బలం బలగం అని మహబూబాబాద్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని గుడిపూడి నవీన్‌రావు అతిధిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో జరిగిన తప్పులను సరిచూసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలందరు యుద్ధ సైనికుల్లా పనిచేసి నా గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, డిఎస్ రవిచంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజీ ఎంపిపి వెంకన్న, సొసైటి చైర్మన్, నాయకులు వెంకన్న, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవాకేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్

*జనగామ టౌన్, మార్చి7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహజ్యోతి, మహాలక్ష్మీ దరఖాస్తుల నమోదు ప్రక్రియ పరిశీలించారు. అలాగే దరఖాస్తుల నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల నమోదుపై అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వృద్ధులకు అండగా ఉంటుంది

మొదటి పేజి తరువాయి :

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రభుత్వం వృద్ధులకు అండగా ఉంటుందని, అదేవిధంగా మహిళాసంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ, శిశుసంక్షేమం, గిరిజన అభివృద్ధిశాఖమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట వద్ద కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3.20ఎకరాల్లో రూ.15కోట్ల వ్యయంతో నిర్మించిన మహిళా వృద్ధాప్య ఆశ్రమాన్ని (రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోం సొసైటీ) రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ, శిశుసంక్షేమం, గిరిజన అభివృద్ధిశాఖమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ షేక్





రిజ్వాన్‌భాషా, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతీ నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దవారు పసిపిల్లలతో సమానమని, వారి ఆలన, పాలన చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఎంతో ఉందన్నారు. వారు లేకుంటే మనం లేమని అన్నారు. ఈవిషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకు రాదన్నారు. ప్రభుత్వం వృద్ధులకు అండగా ఉంటుందని తెలియచేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. అదేవిధంగా మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారంటీలతో రూపకల్పన చేసిందన్నారు. తొలివిడత ఆర్‌టీసీ బస్సు ఉచిత ప్రయాణానికి, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అదేవిధంగా ఈ రుద్రమదేవి సొసైటీ మనందరికి ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల





ఐలయ్య, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాణి రుద్రమ మహిలా సొసైటీ సీఈవో కవితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డీడబ్ల్యుఓ జె.జయంతి, డీసీఎస్‌ఓ రోజారాణి, ఇతర అధికారులతోపాటు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

**-ఉపవాస దీక్ష విరమణకు భగ్గుమంటున్న పండ్ల ధరలు**

ప్రభాతవార్త-పరకాల:



పరకాల పట్టణంలో శివరాత్రి సందర్భంగా అందరూ కొనుగోలు చేసే పండ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.వినియోగదారుని నడ్డి విరిచే విధంగా ధరలు భయపెడుతున్నాయి.మార్కెట్లో పళ్ళ దుకాణాలు భారీగా ఉండడంతో ధరలు తక్కువగా ఉంటాయని అందరూ భావించారు.అరటిపళ్ళు 80 రూపాయలకు డజన్ పలకగా అంగూర్ 120 రూపాయలకు కిలో పలుకుతున్నాయి.పుచ్చకాయలు,కర్బూజ రూ.100కిలో చెప్తున్నారు.ఈ విధంగా ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు కొనుగోలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నాయి.శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమం పళ్ళతో పూర్తి చేసేకునేందుకు అందరు తాపత్రయపడతారు.ధరలు భారీగా పెరగడంతో వినియోగదారుల పరిస్థితి ఎటు పాలుపోలేని విధంగా మారిపోయింది.మండల పరిధిలోని ఆలయాలు శివరాత్రి ఉత్సవాలను ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు.పట్టణంలోని భవాని సహిత కుంకుమేశ్వరాలయం,శివాలయాల్లో అభిషేకాలు చేసుకునేందుకు ఆలయ నిర్వాహకులంత పురోహితులతో సమయమును నిర్ధారించుకుంటున్న పరిస్థితి నెలకొంది.కుంకుమేశ్వరాలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఆలయం నిర్వాహకులు ఏర్పాటు చేసుకుంటున్నారు.పరకాల పోలీసులు ఆయా ఆలయాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు సునాయసంగా దర్శనం చేసుకుని వెళ్లే విధంగా సమీక్షించారు.శివరాత్రి సందర్భంగా అన్ని ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు అయితే చేసుకున్న పరిస్థితి నెలకొంది.

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

పరకాల, మార్చి 7, ప్రభాతవార్త



కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని ,స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లిన వారితో నష్టమేమీ లేదన్నారు.పార్టీ నుంచి దగ్గరలోనే ఉందన్నారు.పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దని,పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతూ పార్టీ మారాలని చేసునతన్న బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## తాడు గుంజుడు పోటీల్లో విజేతలు వీరే

పర్వతగిరి, మార్చి 7, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం వద్ద బరువు(తాడుగుంజుడు) లాగు పోటీల్లో పలువురు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి బహుమతిగా కల్లెడ శివారు నారెంగతండా 40వేల రూపాయలు, రెండవ బహుమతి నెక్కొండ మండలం పిట్టకాలతండా 30వేల రూపాయలు, మూడో బహుమతి కల్లెడ 20వేల రూపాయలు, నాల్గో బహుతి నెక్కొండ మండలం వెంకటాపురం పదివేల రూపాయలు గెలుచుకున్నారు.



## కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, మార్చి 7, ప్రభాతవార్త



కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం పేదలకు వరమని రాబోయే రోజులలో పెళ్లయిన వెంటనే లక్ష 116 రూపాయల చెక్కుతో పాటు తుల బంగారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడినడ అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, పరకాల, నడికుడా, దామెర, ఆత్మకూర్, మండలాల పరిధిలోని 69 మంది లబ్దిదారులకు 69 లక్షల 8 వేల 4 రూపాయల కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరకాల ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదా పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులు చెక్కులను ఇవ్వడం జరుగుతుందని వెంట వెంటనే ఆర్డీవో తాసీల్దార్లు అందించేలా కృషి చేస్తున్నారని ఇకనుండి గతంలో లాగా లబ్దిదారులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా పెళ్లయిన వెంటనే అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేసునతన్నదని పెళ్లికి ముందే లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని అందుకు అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు. నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి

**-21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి జయంత్ లాల్**

పరకాల, మార్చి 7 ప్రభాతవార్త



వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని పరకాల మున్సిపల్ పరిధి 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి జయంత్ లాల్ పేర్కొన్నారు.గురువారం వార్డు పరిధిలో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీ పనులను మున్సిపల్ కమిషనర్ నరసింహ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలోని సుధమల్ల సమ్మయ్య వీధిలో వార్డు ప్రజల సమస్య గమనించి,కౌన్సిల్ సమావేశంలో 14వ ఫైనాన్స్ నిధుల నుండి 7లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.వార్డు ప్రజల సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కారానికి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, సోదా అనిత రామకృష్ణ, ఏకు రాజు, పసుల రమేష్, మార్కా రఘుపతి, బండి సదానందం, షబ్బీర్ అలీ, మున్సిపల్ ఏఈ వంశీ, వార్డు నాయకులు బొల్లె భిక్షపతి, మాజీ జెడ్పిటిసి, సుధమల్ల రమేష్, దేవు స్వామి,శ్రీధర్ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపులతోనే అభివృద్ధి

పర్వతగిరి, మార్చి 7, ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకోవడం ద్వారా అభివృద్ధి సాధించవచ్చని ఎస్‌పిఎం మురళీకృష్ణ అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని సబ్‌పోస్టాఫీసులో తెలంగాణలో మొట్టమొదటి సుకన్య అకౌంట్ క్లోజింగ్ పర్వతగిరికి చెందిన జి.కృష్ణవేణి పెండ్లి కోసం డబ్బును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం చిన్ననాటి నుండే పొదుపులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా వారి ఉన్నత చదువులు, వివాహ అవసరాల కోసం ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది రాజు, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మహిళా దినోత్సవ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.నాగశ్రీ, పి.బానుమతి, ఆరోఫాఅండ్‌హోప్స్ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు ఎస్కే.షానాజ్, అమ్మనాన్న వృద్ధాశ్రమ నిర్వాహకురాలు భూక్యా కాంతమ్మలను మెమెంటోలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరా హుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, రాంబాబు, తారా ప్రసాద్, బుజ్జమ్మ, నాగదేవి, సీతారత్నం, ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, శ్రీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీయూపీఎస్ కూనవరంలో మహిళాదినోత్సవ వేడుకలు



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 7 :

మణుగూరు మండల పరిధిలోని కూనవరం పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు ఆర్.జయలక్ష్మిని విద్యార్థుల చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్య తను వివరించారు. ప్రధానోపాధ్యాయులు కె.సారయ్య, ఉపాధ్యాయులు రఘుమోహన్‌రావు, బి.ఈరు, బి.పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో మహాశివరాత్రి పురస్కరించుకొని గురువారం తహసీల్దార్ కే నాగాప్రసాద్ చలివేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వివిధ పనులతో మండలంలోని ప్రజలు ఎండలో పడి కరకగూడెం వస్తారు వారి దహార్తి తీర్చేందుకు చలివేంద్రం బాగాఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.

